జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



కృష్ణ | మంగళవారం 11 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :208 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ı సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 ı చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఝార్ఖండ్ అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత

- విద్యార్థులపై లాఠీఛార్జ్, వాటర్ కేనాన్ల ప్రయోగం
- పరీక్షల్లో అక్రమాలపై రాంచీలో విద్యార్థుల భారీ నిరసన
- అసెంబ్లీ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులు
- బారికేడ్లు తొలగించేందుకు యత్నించడంతో వాటర్ కేనాన్లతో పోలీసులు అడ్డుకట్ట

# శరవేగంగా పనులు

- 2027 మార్చికి పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తి
- కేంద్రమంత్రి స్పష్టం
- రాజ్యసభలో పోలవరం నిర్మాణ పురోగతిపై వివరాలు వెల్లడి
- తొలిదశలో 41.15 మీటర్ల వరకే నీటి నిల్వకు అవకాశం
- 2023 ధరల ప్రకారం రూ.30,436.95 కోట్ల వ్యయం అంచనా



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలు వెల్లడించింది. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల వరకు నీటి నిల్వకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా నిధులు, పనుల పురోగతి, నిర్వాసితుల తరలింపు తదితర అంశాలను సవివరంగా సభ ముందు ఉంచారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2023 ధరల ప్రకారం రూ.30,436.95 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ తెలిపారు. ఈ మొత్తం వ్యయంలో రూ.12,157.53 కోట్లను కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తుందని వెల్లడించారు. 2021–22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025–26 వరకు ఈ ప్రాజెక్టుకు కేంద్రం - మిగతా3లో

# పటిష్ఠ భద్రతతో పాస్‌బుక్కులు



- 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు
- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం

**అమరావతి**

రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో - మిగతా3లో



## గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం

- సభలో నుంచి పారిపోవద్దు రాహుల్
- సజావుగా పనిచేయకుండా అడ్డుకోవడమే వారి ఉద్దేశం: బీజేపీ
- గత 15 రోజులుగా పార్లమెంటుకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగిస్తున్నారని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ధ్వజం
- అమిత్ షా ఇచ్చే సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని రిజిజు ప్రశ్న

# సురక్షితంగా తీసుకొస్తాం



- థాయ్‌లాండ్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు అండగా మంత్రి నారా లోకేశ్
- ఉద్యోగాల పేరుతో థాయ్‌లాండ్‌కు వెళ్లి మోసపోయిన తెలుగు యువత
- సైబర్ నేరగాళ్ల చెర నుంచి తప్పించుకుని సరిహద్దుల్లో చిక్కుకున్న బాధితులు
- తమను రక్షించాలంటూ సోషల్ మీడియా ద్వారా అభ్యర్థన
- స్పందించిన మంత్రి నారా లోకేశ్, సురక్షితంగా రప్పిస్తామని హామీ
- విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడి

**అమరావతి**

ఉద్యోగాల ఆశతో థాయ్‌లాండ్‌కు వెళ్లి, సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి మోసపోయిన తెలుగు యువతకు ఏపీ ప్రభుత్వం అండగా నిలిచింది. మయన్మార్–థాయ్‌లాండ్ సరిహద్దుల్లో నిస్సహాయ స్థితిలో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తున్నట్లు ఆయన - మిగతా3లో

## మోదీ, షా ధైర్యం చేయడంలేదు

- పార్లమెంటులో ప్రతిష్టంభన తొలగించేందుకు కాంగ్రెస్ 3 డిమాండ్లు
- ఢిల్లీలో యువతపై దాడికి ఆదేశించింది అమిత్ షానా కాదో చెప్పాలని డిమాండ్
- యువతపై జరిగిన దాడికి ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- రామమందిరంలో దొంగతనం అంశంపైనా చర్చకు డిమాండ్





## రామమందిర పూజారులకు కొత్త డ్రెస్ కోడ్

ఇకపై రోజూ పసుపు రంగు వస్త్రాలే!

# గోవింద నామాలతో పేరడీలా?

- వైఎస్సార్సీపీ నేతలపై పవన్ కల్యాణ్ ఫైర్
- నెల్లూరులో వైఎస్సార్సీపీ నేతల తీరుపై డిప్యూటీ సీఎం ఆగ్రహం
- రాజకీయాల కోసం పవిత్ర దైవ నామాలతో పేరడీలు చేయడం దారుణమన్న జనసేనాని
- హిందూ ధార్మిక విశ్వాసాలు, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపాటు



**అమరావతి**

రాజకీయ నిరసనల కోసం పవిత్రమైన దైవ నామాలను, భక్తి గీతాలను అపహాస్యం చేయడంపై ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలో వైఎస్సార్సీపీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో గోవింద నామాలను పేరడీలుగా పాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ అధికారిక 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. నెల్లూరు నగరంలో వైఎస్సార్సీపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ నిరసనల్లో వారు రాజకీయ విమర్శల కోసం దైవాన్ని కొలిచే మంత్రాలు, పవిత్ర నామాలను వాడుకున్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని భక్తితో కొలుస్తూ ఆలపించే పవిత్ర దైవ నామాలను పేరడీలుగా మార్చేశారు. భక్తి గీతాలను తమ రాజకీయ అవసరాల కోసం అపహాస్యం చేస్తూ పాడారు. వైఎస్సార్సీపీ నేతల ఈ తీరు వివాదాస్పదంగా మారింది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా - మిగతా3లో

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్..

- ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!
- ఢిల్లీలోని ఫేక్ కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ బ్యూరో దాడులు
- తెలుగు మాట్లాడే యువతులనే టెలీకాలర్లుగా నియమించుకున్న కేటుగాళ్లు
- లోన్ల పేరుతో మోసం, 21 మంది యువతులతో పాటు వ్యక్తి అరెస్టు
- ప్రధాన సూత్రధారులు పరారీ, కొనసాగుతున్న దర్యాప్తు



# గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సీఐ వి. కృష్ణ, ఎస్ఐ జి. అప్పలరాజు పిలుపు**
**గన్నవరంలో ఎటపాక పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సు**
**అతివేగ ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై చర్యలు తీసుకోవాలి**
**పాఠశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి**
**గుడుంబా, బెల్ట్‌షాపులను అరికట్టాలి**
**ఎటపాక పోలీసులకు గన్నవరం గ్రామస్తుల విజ్ఞప్తి**




**ఎటపాక, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):**యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్ఐ జి. అప్పలరాజు పిలుపునిచ్చారు. ఎటపాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని గన్నవరం గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువతకు చట్టాలు, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వి. కృష్ణ, ఎస్ఐ జి. అప్పలరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయాలు జరిగినా ఉపేక్షించబోమని, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించి ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నేరుగా తమకు లేదా 100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందే విధానాన్ని ప్రజలకు వివరించారు.

### అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలి

గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

### పోలీసులకు గన్నవరం గ్రామస్తుల విజ్ఞప్తి

అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో కొందరు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను అతివేగంగా, ప్రమాదకరంగా నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలతో పెద్ద శబ్దాలు చేస్తూ వేగంగా వెళ్తున్నారని, ఇలాంటి వారిని కట్టడి చేసి అవసరమైతే కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరారు.

### గుడుంబా, బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలి

గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడంతో పాటు అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై సీఐ స్పందిస్తూ అలాంటి వారిపై కేసులు నమోదు చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గన్నవరం గ్రామంలోని పాఠశాలలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడానికి పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక తెదేపా మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేల్‌లో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ







**డీఎస్సీ--2025 అవకతవకలపై సీబీఐ విచారణకు డిమాండ్**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, డీఎస్సీ--2025 పరీక్షల నిర్వహణలో జరిగిన భారీ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లా బద్వేల్ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని నేతలు డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువ నాయకులు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనకు పార్టీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శ్రీ డి.సి. గోవింద రెడ్డి, మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ర్యాలీ ప్రారంభానికి ముందు నేతలందరూ పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి నిరసన ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభమైన సమయం నుంచే పోలీసులు భారీగా మోహరించి, అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ అడ్డంకులు సృష్టించారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న డీఎస్సీ అభ్యర్థులను, నిరుద్యోగులను పోలీసులు అడ్డుగోలుగా నిలిపివేయడంపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణిచివేయడం దారుణమని వారు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని అరెస్టులకు పాల్పడినా నిరుద్యోగుల తరపున తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయి సీబీఐ విచారణ జరిపించే వరకు, నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు మరియు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేంత వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ కూడలి వద్ద ప్రెస్ క్లబ్ కు అనుకూలమైన స్థలం కేటాయించాలి

**తహశీల్దార్‌కు మాజీ జడ్పీ విపక్షనేత**
**కరణం రామ్మోహన్ చౌదరి సూచన**

**కంబదూరు ఆగస్టు 10: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు: మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ కూడలి వద్ద జర్నలిస్టులకు ప్రజోపయోగకరంగా, అందరికీ అనుకూలంగా ఉండే స్థలాన్ని చూపించాలని మాజీ జెడ్పి విపక్షనేత కరణం రామ్మోహన్ చౌదరి, సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ బాలకిషన్‌ను జర్నలిస్టులతో కలిసి ఆయన కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయులను నాలుగో స్థంభంగా పిలుస్తారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమాచార వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అన్ని విధాలా సహకరించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారానికి పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కంబదూరు మండల కేంద్రంలో జర్నలిస్టుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెక్‌పోస్ట్ కూడలి వద్ద అందరికీ అనుకూలంగా ఉండే స్థలాన్ని గుర్తించి చూపించాలని కోరారు. పాత్రికేయులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



### అందరికీ ఆమోదయోగ్యమైన స్థలం చూపిస్తాం

తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే స్థలాన్ని పరిశీలించి చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు, పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుకూలమైన స్థలాన్ని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జర్నలిస్టులు నాగరాజు, ముత్యాలప్ప, సూర్య నాయక్,హరి, నరేష్, నాగార్జున, రవి, ఖాన్, జయరాం, నిరంజన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కోవెలకుంట్లలో రూ. 2.76 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**కోవెలకుంట్ల పట్టణంలో దాదాపు 2.76 కోట్లతో సీసీ రోడ్లు డ్రెయిన్లు అభివృద్ధి చేసిన మంత్రి**
**కోవెలకుంట్లకు విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు**



**కోవెలకుంట్ల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల ఇందిరమ్మ కాలనీలో రూ. 1 కోటితో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు డ్రెయిన్లు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కోవెలకుంట్లలో సంతపేట కాలనీలో రూ.20 లక్షలతో సీతారాంనగర్, ఆటో నగర్‌లో రూ.15 లక్షలతో సుంకులమ్మ వీధిలో రూ.15 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్లు, సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి కోవెలకుంట్లలో సరస్వతి ఆలయం వద్ద రూ.20 లక్షలతో పద్మావతి నగర్‌లో రూ.20 లక్షలతో సరస్వతి నగర్‌లో రూ.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు మరియు డ్రెయిన్లు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోవెలకుంట్ల జెండా మాను వరకు రూ.20 లక్షలతో సుంకులమ్మ ప్రాంతంలో రూ.10 లక్షలతో బీసీ బాలుర వసతి గృహం వరకు రూ.20 లక్షలతో ఎస్‌బీఐ కార్యాలయం నుండి రూ.16 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దనరెడ్డి

# సోమిరెడ్డి సహకారంతో అభివృద్ధి, సంక్షేమం.



**ముత్తుకూరు, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన సంక్షేమాన్ని అభివృద్ధిని అందించామని కృష్ణపట్నం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండేళ్ల నమ్మకం కార్యక్రమాన్ని మత్స్యకార గ్రామమైన రామ్ నగర్ నందు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమాన్ని కరపత్రాల రూపంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి వివరిస్తూ అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉరవకొండ లో దగా ఙూజపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

**నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్**





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అలాగే రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత వై ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఙూజ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండ భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ పంచాయతీ ఆఫీస్ నుంచి ప్రారంభమైన తహసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా అధికారి వీరన్న పార్టీ నాయకులు, యువజనులు, విద్యార్థులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఙూజ అక్రమాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపి వీరన్న,రాకెట్ల అశోక్, మంజునాథ్ రెడ్డి,ఆమిద్యాల రాజేష్,ఈడిగ ప్రసాద్ ఏసీ ఎర్రిస్వామి, నేను ఒక బసవరాజు, ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ మరియు నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీల మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కడప--మైదుకూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



**ఒకరు మృతి.. నలుగురికి గాయాలు** కడప--మైదుకూరు జాతీయ రహదారిపై పాత టోల్‌గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్తున్న కారు రహదారిపై నిలిచి ఉన్న లారీని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మృతి చెందినట్లు సమాచారం. మరో నలుగురికి గాయాలు అయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను వెంటనే కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి గురైన కారుపై “డిఫెన్స్” అనే పదం మాత్రమే కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే క్షతగాత్రులు, మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు: ఎమ్మెల్యే పితాని

**రూ.2 కోట్లతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన**

**23అడుగులు వెడల్పు, 800మీటర్ల పొడవు సిసి రహదారి**

**నాణ్యత ప్రమాణాలు పాటించేలా నిర్మాణం ప్రజా సమస్యలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**ఆచంట నియోజకవర్గంలో ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్య పరిష్కారం**



**పోడూరు, (ప్రజా జ్యోతి), – ఆగస్టు –10 :** కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా సంస్థల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారు అని మాజీ మంత్రి, ఏపీ అసెంబ్లీ ప్రివిలేజెస్ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పోడూరు మండలం కవిటంలో సోమవారం కవిటం గ్రామ టిడిపి అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి ఆధ్వర్యంలో సంత మార్కెట్ రామాలయం వద్ద నుండి కవిటం కూడలి వంతెన వరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారికి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పుల భారంతో రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించేలా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కుటుంబ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ దిశగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనుల పూర్తి శరవేగంగా జరగడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. నిరుపేదలు సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమంగళి, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ గుడిమెట్ల నరేంద్రరెడ్డి, కవిటం సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చింతపల్లి రత్నకుమారి, మండల బిజెపి, జనసేన అధ్యక్షులు చింతపల్లి రమేష్ శెట్టి, రావి హరీష్ బాబు, టిడిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు, కవిటం యూనిట్ ఇంచార్జ్ మేడపాటి గంగాధర రెడ్డి, జగన్నాధపురం యూనిట్ ఇంచార్జ్ దశిక రామ మోహన్ రావు, మండల సమైక్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి, కవిటం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు గండేటి సురేష్ కుమార్, బిజెపి అధ్యక్షుడు మేడపాటి ప్రసాద్ రెడ్డి, పోడూరు టిడిపి అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, కవిటం గ్రామ నాయకులు బి.దుర్గాప్రసాద్, దొంగ గవరయ్య, గుబ్బల వెంకటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, మండల నాయకులు దొంగ సూర్య ప్రసాద్, పెనుమాదం సొసైటీ సభ్యుడు పితాని సూర్యనారాయణ, ఎంపీడీవో మంగ కుమారి, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఆర్ అండ్ బి ఏ ఈ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, వివిధ మండలాధికారులు పాల్గొన్నారు.

# వాకలపూడిలో భూవివాదం

**: ఎమ్మెల్యే నానాజీ మేనల్లుడిపై జనసేన నేత చింతకాయల శ్రీను సంచలన ఆరోపణలు**





**కాకినాడ రూరల్ (వాకలపూడి):(ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ పరిధిలోని వాకలపూడి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జనసేన పార్టీ నాయకుడు చింతకాయల శ్రీనుకు సంబంధించిన భూమి విషయంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మేనల్లుడు బన్ను మరియు అతని అనుచరులు దౌర్జన్యానికి దిగడమే కాకుండా, మత్స్యకార కులాన్ని కించపరిచారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే మేనల్లుడి వైఖరికి నిరసనగా చింతకాయల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు చింతకాయల శ్రీను మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు ఆయన మాట్లాడుతూ నేను జనసేన పార్టీలో క్రియాశీలక నాయకుడిగా ఉన్నాను. నా సొంత స్థలాన్ని కూటమి ప్రభుత్వంలో భాగమైన ఎమ్మెల్యే పంతం నానాజీ మేనల్లుడు బన్ను కబ్జా చేయడం అత్యంత దారుణం. ఈ అన్యాయాన్ని వివరించడానికి, ఎమ్మెల్యే నానాజీ కలవడానికి నేను ఎన్నో సార్లు ప్రయత్నించాను. కానీ ఆయన అందుబాటులో లేరని చెప్పడం లేదా నన్ను కలవడానికి ఇష్టపడకపోవడం వెనుక ఉన్న అంతర్యమేంటో అర్థం కావడం లేదు."సదరు భూమి వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. అయినప్పటికీ సర్పవరం పోలీసులు, ముఖ్యంగా సీఐ మా వారిపై లాఠీఛార్జ్ చేయడం ఘోరం. ఈ దాడిలో చాలా మందికి గాయాలయ్యాయి. మా స్థలం విషయంలో మాపైనే తప్పుడు కేసులు పెట్టాలంటూ బన్ను తమపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు స్వయంగా పోలీసులే చెబుతున్నారు. అటు వాకలపూడి పంచాయతీ అధికారులను సంప్రదిస్తే.. 'మాకు రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉంది, మేము ఏమీ చేయలేము' అంటూ చేతులెత్తేస్తున్నారు."

**మత్స్యకారులను కించపరిస్తే ఎమ్మెల్యేకే నష్టం**

ఎటువంటి రాజకీయ లబ్ధి ఆశించకుండా జనసేన పార్టీ గెలుపు కోసం రాత్రింబగళ్లు కష్టపడిన వారు మత్స్యకారులు. అలాంటి మత్స్యకార కులాన్ని ఎమ్మెల్యే మేనల్లుడు బన్ను చులకన చేసి మాట్లాడటం తీవ్రంగా ఖండించ దగ్గ విషయం. ఇలాంటి వైఖరి వల్ల రానున్న రోజుల్లో ఎమ్మెల్యే పంతం నానాజీ కే తీవ్ర నష్టం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఒక్కసారి కూడా మా ప్రాంతంలో పర్యటించలేదు, ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి" అని శ్రీను డిమాండ్ చేశారు.

## ఇంటింటి పండుగ బిజెపి అజెండా అధ్యక్షుడుఅభిరుచి మధు,



**డోన్ ( ప్రజా జ్యోతి )ఆగస్టు 10** నంద్యాల జిల్లా డోన్ టౌన్ నందు సోమవారంహర్ ఘర్ కి తిరంగా, కార్యక్రమం ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆదేశాల మేరకుడోన్ పట్టణంలో నిర్వహించిన"హర్ ఘర్ తిరంగా జాతీయ జెండాల ర్యాలీ కార్యక్రమంను బిజెపి నాయకులు ఏపీ బిజెపి యువమోర్చ, రాష్ట్ర అధ్యక్షులుసునీల్ రెడ్డి, డోన్,బిజెపియువనాయకుడు ట్రెజరీ ( కోశాధికారి) కమలేష్,, బిజె వైఎమ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ సుబ్బరాజు,బొమ్మనవిజయ్,జిల్లా అధ్యక్షులు సిలవరి వెంకటేష్ డోన్ పట్టణం మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకట రమణ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి,యువ నాయకుడుకమలేష్ కేకుకట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచారు,బిజెవైఎమ్ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజా ఆమోదం పొందాయనిదేశ భద్రత కోసం ప్రజలు ప్రతి రాష్ట్రంలో బీజేపీకి మద్దతు ఇస్తున్నారని అన్నారు, డోన్ బిజెపియువనాయకులు, సీనియర్ నాయకులు, ఐకమత్యంతో రాబోయే ఏ ఎలక్షన్ లోనైనా విజయం సాధించాలని టౌన్ లో గ్రామాలలో బిజెపి జెండా అధిక సంఖ్యలో ఎగురవేయాలని కూటమి ప్రభుత్వంలో బాగా వర్క్ చేసి కచ్చితంగా బిజెపి పార్టీకి మంచి పేరు తేవాలని పార్టీ ఎప్పుడు పిలుపు ఇచ్చిన బీజేపీ యువ నాయకులు సిద్ధంగా ఉండాలని, ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని బిజెపి పెద్దలు తెలిపారు,

## దళిత కేఎల్ జానయ్య భూమికి రక్షణ కల్పించాలని తాసిల్దార్ కు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ వినతి



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 447–ఏ లో గల కేఎల్ జానయ్య పొలానికి రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ, కేఎల్ జానయ్య కుటుంబ సభ్యులతో గుంతకల్లు తాసిల్దార్ రమాదేవికి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరి గోపాల్ మాదిగ మాట్లాడుతూ కసాపురం గ్రామానికి చెందిన మాదిగ కుటుంబా నికి చెందిన కేఎల్ జానయ్య గత 50 సంవత్సరాలుగా కసాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 447–ఏ నందు 1 ఎకరా 20 సెంట్లు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇటీవల కాలంలో ఆ గ్రామానికి సంబంధంలేని వేరే గ్రామం వారు వారికి ఆధార్ ఆధారాలు కూడా ఇక్కడ లేవు అయినా బిసి కులానికి సంబంధించిన వ్యక్తులు ఆ భూమిపైన నకిలీ రికార్డు లను సృష్టించి ఈ భూమి మాది అని కేఎల్ జానయ్య మాదిగ ను ఇబ్బంది పెడుతున్నటు వంటి విషయం తెలుసుకొని సోమవారం గుంతకల్లు తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇచ్చి మాదిగల భూమికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. లేనిపక్షంలో గుంతకల్లు మండల కేంద్రంగా భారీ ఎత్తున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల ఉపాధ్యక్షుడు మంజునాథ్ మాదిగ, కళ్యాణదుర్గం ఎం ఎస్ పి కన్వీనర్ రాయుడు మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, రాయదుర్గం నియోజకవర్గ ఇన్చార్జి సవారప్ప మాదిగ, కసాపురం గ్రామ అధ్యక్షుడు రమేష్ మాదిగ, బాధితులు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం

**ఈ నెల 12న బద్వేల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**బద్వేల్ పట్టణ వార్డుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆగస్టు 6 నుండి 15 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శనివారం రెండవ వార్డు లక్ష్మీపాలెంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, రూరల్ కార్యదర్శి ఇమ్మన్యుయేల్ మాట్లాడుతూ, బద్వేల్ పట్టణంలోని వార్డుల్లో రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని, మున్సిపల్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైతు, కార్మిక సమస్యలు దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయన్నారు. నిత్యావసర ధరల నియంత్రణ, నాణ్యమైన విద్య–వైద్యం, యువతకు ఉపాధి, మహిళా రిజర్వేషన్ అమలు, కార్మిక–దళిత హక్కుల పరిరక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న బద్వేల్ లో జరిగే సిపిఐ బహిరంగ సభను ప్రజలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ, పట్టణ సహాయ కార్యదర్శి వంగూరు నాగరాజ్, జివిల్ నరసింహ, ఓబుళపతి, భాష, కార్యదర్శి మునిరత్నం, డి హెచ్ పి ఎస్ నాయకులు రమణ, శాఖా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బన్ను కు ఎలాంటి సంబంధం లేదు !

**కుల, మతాలకు సంబంధం లేని వ్యక్తిగత భూ వివాదం: కిషోర్ రెడ్డి నాయుడు**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** వాకలపూడి గ్రామంలో జరుగుతున్న భూ వివాదంలో స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ, ఆయన మేనల్లుడు బన్నుగానీ తమకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు అవాస్తవమని కిషోర్ రెడ్డి నాయుడు స్పష్టం చేశారు. ఈ భూ వివాదానికి కులాలు, మతాలతో ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి నాయుడు మాట్లాడుతూ.. పాలిక అప్పారావు భార్య గోపమ్మ వద్ద 2004లో సర్వే నంబర్ 212/3లో 277 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన 31వ ప్లాట్‌ను, అలాగే 2005లో అదే సర్వే నంబర్‌లో 388 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన 29వ ప్లాట్‌ను ముద్రగడ మురళీకృష్ణ నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. తమ స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్న సమయంలో స్థానిక వైసీపీ నాయకులు తనను బెదిరించారని కిషోర్ రెడ్డి నాయుడు ఆరోపించారు. తమ స్థలంలోకి వచ్చిన వారికి న్యాయపరంగా నోటీసులు కూడా జారీ చేశామని, అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని తెలిపారు. భూ వివాదానికి సంబంధించి అధికారులకు ఫిర్యాదు చేశామని, పంచాయతీ అధికారుల ద్వారా కూడా నోటీసులు జారీ చేయించినట్లు కిషోర్ రెడ్డి నాయుడు పేర్కొన్నారు. తమ వద్ద స్థలానికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని, సమస్యను అధికారులు చట్టపరంగా పరిష్కరించాలని కోరారు. ఈ వివాదాన్ని కులాలు, మతాల అంశంగా చిత్రీకరించడం సరికాదని ఆయన అన్నారు. ఇది పూర్తిగా స్థలానికి సంబంధించిన వ్యక్తిగత వివాదమని, రాజకీయ నాయకులకు లేదా కుల, మత పరమైన అంశాలకు ఎలాంటి సంబంధం లేదని కిషోర్ రెడ్డి నాయుడు స్పష్టం చేశారు.

## వాకలపూడిలో భూవివాదం

**ఎమ్మెల్యే నానాజీ మేనల్లుడిపై జనసేన నేత చింతకాయల శ్రీను సంచలన ఆరోపణలు**

**కాకినాడ రూరల్ (వాకలపూడి): (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ పరిధిలోని వాకలపూడి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జనసేన పార్టీ నాయకుడు చింతకాయల శ్రీనుకు సంబంధించిన భూమి విషయంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మేనల్లుడు బన్ను మరియు అతని అనుచరులు దౌర్జన్యానికి దిగడమే కాకుండా, మత్స్యకార కులాన్ని కించపరిచారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే మేనల్లుడి వైఖరికి నిరసనగా చింతకాయల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు చింతకాయల శ్రీను మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు ఆయన మాట్లాడుతూ నేను జనసేన పార్టీలో క్రియాశీలక నాయకుడిగా ఉన్నాను. నా సొంత స్థలాన్ని కూటమి ప్రభుత్వంలో భాగమైన ఎమ్మెల్యే పంతం నానాజీ మేనల్లుడు బన్ను కబ్జా చేయడం అత్యంత దారుణం. ఈ అన్యాయాన్ని వివరించడానికి, ఎమ్మెల్యే నానాజీ కలవడానికి నేను ఎన్నో సార్లు ప్రయత్నించాను. కానీ ఆయన అందుబాటులో లేరని చెప్పడం లేదా నన్ను కలవడానికి ఇష్టపడకపోవడం వెనుక ఉన్న అంతర్యమేంటో అర్థం కావడం లేదు."సదరు భూమి వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. అయినప్పటికీ సర్పవరం పోలీసులు, ముఖ్యంగా సీఐ మా వారిపై లాఠీఛార్జ్ చేయడం ఘోరం. ఈ దాడిలో చాలా మందికి గాయాలయ్యాయి. మా స్థలం విషయంలో మాపైనే తప్పుడు కేసులు పెట్టాలంటూ బన్ను తమపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు స్వయంగా పోలీసులే చెబుతున్నారు. అటు వాకలపూడి పంచాయతీ అధికారులను సంప్రదిస్తే.. 'మాకు రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉంది, మేము ఏమీ చేయలేము' అంటూ చేతులెత్తేస్తున్నారు."

**మత్స్యకారులను కించపరిస్తే ఎమ్మెల్యేకే నష్టం**

ఎటువంటి రాజకీయ లబ్ధి ఆశించకుండా జనసేన పార్టీ గెలుపు కోసం రాత్రింబగళ్లు కష్టపడిన వారు మత్స్యకారులు. అలాంటి మత్స్యకార కులాన్ని ఎమ్మెల్యే మేనల్లుడు బన్ను చులకన చేసి మాట్లాడటం తీవ్రంగా ఖండించ దగ్గ విషయం. ఇలాంటి వైఖరి వల్ల రానున్న రోజుల్లో ఎమ్మెల్యే పంతం నానాజీ కే తీవ్ర నష్టం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఒక్కసారి కూడా మా ప్రాంతంలో పర్యటించలేదు, ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి" అని శ్రీను డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పూర్తి స్థాయి సంతృప్తి-టీడీపీ నాయకులు



**నందవరం, అగస్ట్ 10(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలో ని పూలచింత గ్రామంలో కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, నందవరం మండల టీడీపీ అధ్యక్షుడు కాశీంవలి, టీడీపీ నాయకుడు బండే గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు పూర్తి స్థాయి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, ఆటో డ్రైవర్లు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల టీడీపీ నాయకులు, పూలచింత గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖోఖో అండర్ -23 పోటీలకు ఎంపికైన దువ్వూరు యువకులు



**దువ్వూరు,ఆగస్టు10 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రానికి చెందిన అన్నదములు షేక్ మక్తుమ్ సాబ్, షేక్ అబ్దుల్ కలాం యువకులు కడప పట్టణంలో ని వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన ఖో ఖో పోటీలలో గెలుపొంది అమరావతి ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారు. కడప జిల్లా తరుపున అమరావతి ఛాంపియన్ షిప్ ఖోఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈ ఖోఖో పోటీలు ఈ నెల 16 నుంచి 26 తేదీ లలో జరుగుతున్నట్లు వారు తెలిపారు.

# పేపర్ ప్రకటనలు ఇంకెంతకాలం సీఎం సార్.....?

## ఏజెన్సీ ఉద్యోగ నియామకల చట్టం ఎప్పుడు చేస్తారో కచ్చితంగా చెప్పండి....

## 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి







**కూనవరం ఆగస్టు 10,( ప్రజా జ్యోతి)**దపోలవరం జిల్లా, కూనవరం మండల పరిధిలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం చిన్నార్కూర్ పంచాయతీలో జీన్నెలగూడెం గ్రామం పంద్రాజుపల్లి గ్రామం లోఘనంగా రేలా నృత్యాలు, కొమ్ము కోయ విన్యాసాలతో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసి సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు పాలక ప్రభుత్వాల నుంచి ఆదివాసులు కోరుకునేది పేపర్ ప్రకటనలు కాదని, ఏజెన్సీలో ఆదివాసులకు 100% ఉద్యోగాలు కల్పించే చట్టం మరియు 1/70 చట్ట పరిరక్షణ ముఖ్యమని దీనితో పాటుగా ఆదివాసీ హక్కులు చట్టాలను కాపాడబడడం కోసం ఆదివాసులంతా కలసికట్టుగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కూనవరం మండలం లోని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని ఆదివాసి గ్రామాల్లో ఆదివాసి జెండా ఆవిష్కరణలు జరిపి కూనవరం మండలంలోని కోతలగుట్ట కొమరం భీమ్ విగ్రహం సచివాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు ఆదివాసి సంఘాల నాయకులు అందరూ కలిసి ఆదివాసి అమరవీరుల ఫోటోలకు నివాళులర్పిస్తూ ఆదివాసి స్థూపాల వద్ద కొబ్బరికాయలు కొట్టి,జండా ఆవిష్కరణ చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాలను అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపడంతో పాటుగా ఉన్న చట్టాలను తుంగలో తొక్కాలని చూస్తున్నాయని ఇదేవిధంగా వ్యవహరిస్తే ఆదివాసి సమాజం మొత్తం ఉప్పెనలా కదిలి పోరుబాట నడుపుతుందని హెచ్చరిక చేశారు. రెండు మూడేళ్లుగా జీవో నెంబర్ 3 విషయంలో పాలక ప్రభుత్వాలు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి తప్ప పునరుద్ధరించి చట్టం చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆదివాసిల భూములకు రక్షణగా ఉన్నటువంటి 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కొంతమంది కుట్ర దారులు కేసులు వేస్తుంటే ఆ చట్టాన్ని కాపాడడం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. ఇదే తీరుగా పాలకులు వ్యవహరిస్తే ఆదివాసులందరినీ ఐక్యం చేసి కొమరం భీమ్, కారం తమ్మన్న దొర బీర్సా ముండా, అల్లూరి లాంటి ఆదివాసి అమరవీరుల స్ఫూర్తితో మెరుపు పోరాటం చేయక తప్పదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదివాసి హక్కులు చట్టాలను అమలు చేయడంలో ముందుకు రావాలని కోరారు. మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు పిసా కమిటీ సభ్యులు, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా ఉద్యోగ సంఘాల నాయకులు ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

# కూనవరంలో ఆగస్టు 13న టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

### సంస్థాగత బలోపేతం, డోర్ టు డోర్ కార్యక్రమంపై కార్యాచరణ





**కూనవరం: ఆగస్టు 10, ప్రజా జ్యోతి** రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో కూనవరం మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కమిటీ నాయకులు తెలిపారు. కూనవరం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, అనుబంధ కమిటీల బాధ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, సొసైటీ చైర్మన్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలతో మరింత మమేకం కావడం తదితర అంశాలపై చర్చించనున్నారు. అనంతరం మండల పరిధిలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలి ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకుని సమావేశాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కమిటీ కోరింది. కార్యక్రమానికి హాజరయ్యే వారికి భోజన సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.తేదీ: 13-08-2026 సమయం: ఉదయం 9:00 గంటలకు వేదిక: కూనవరం టీడీపీ పార్టీ కార్యాలయం యాడవల్లి భాస్కర్ రావు -- టీడీపీ మండల అధ్యక్షులు పొడియం అప్పారావు -- టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మోసం రాము -- క్లస్టర్ ఇన్‌చార్జ్ టీడీపీ మండల కమిటీ, కూనవరం

# బుట్టాయిగూడెం శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు

### సోమవారం వేళ శివనామస్మరణతో మారుమోగిన బుట్టాయిగూడెం

### ఘనంగా అన్నదాన కార్యక్రమం

### అన్నప్రసాద వితరణ చేసిన గద్దల ప్రసాద్-కీర్తి దంపతులు




**ఎటపాక, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):**పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపించారు. ఘనంగా అన్నదాన వితరణ ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపాక గ్రామానికి చెందిన దాతలు గద్దల ప్రసాద్ - కీర్తి దంపతులు అన్నప్రసాద వితరణకు ఆర్థిక సహకారం అందించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.దాతలకు ఆలయ కమిటీ అభినందనలు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దాతలు, భక్తుల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మిక సేవాభావంతో ముందడుగు వేసి అన్నదానానికి సహకరించిన గద్దల ప్రసాద్ దంపతులను కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావులతో పాటు స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమః శివాయ" నామస్మరణలతో మారుమోగి, భక్తిపారవశ్యంతో నిండిపోయింది.

## ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 10: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపూర్ మండలం చలివిందల పంచాయతీలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయవంతమైన పాలన సందర్భంగా ఇంటింటికీ సుపరిపాలన కార్యక్రమాన్ని ఈరోజు అత్యంత వైభవంగా నిర్వహించారు స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతినిధులు శ్రీనివాస్ బాలాజీ లతో పాటు హిందూపూర్ రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అశ్వత్థరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు ఆదినారాయణ అరుణాచల్ రెడ్డి హనుమంత రాయుడు చిన్నారెడ్డి శివశంకర్ రెడ్డి ఐటీడీపీ రామంజి తెలుగు యూత్ అధ్యక్షులు రామకృష్ణ బీసీ సెల్ ప్రెసిడెంట్ బాబు రామకృష్ణారెడ్డి నారాయణప్ప నరసింహులు చాంద్ భాషా రామచంద్ర విజయ్ రెడ్డి నరేష్ రమేష్ కుమార్ సాయి బూత్ కన్వీనర్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మెగా డీఎస్సీ దగా డీఎస్సీ పై నిరసనగా భారీ బైక్ ర్యాలీ కార్యక్రమములో పాలుగొన్న రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 10: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపురం పట్టణంలో మెగా డీఎస్సీ దగా డీఎస్సీ అంటూ కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు నియోజకవర్గ ఇన్‌చార్జి దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలలు చేశారు ఈ ర్యాలీకి బీఎస్పీ ఎమ్మెస్ ఎఫ్ ఆర్ఎస్పి నాయకులు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు

## మెగాడిఎస్సి దగాడిఎస్సి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: ఆగస్టు 10: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపురం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా డీఎస్సీ దగాడిఎస్సి కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మద్దతు కొలిచారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాల పై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదేవిధంగా రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అత్యలపై దాడులపై పాస్టర్ ట్రాక్కోర్టులు ఏర్పాటు చేయాలని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామాజిక ఉద్యమ నేత రవికుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు

## మెగా డీఎస్సీ అవకతవకలకు వ్యతిరేకంగా ఉద్యమ గర్జన!



**కోవెలకుంట్ల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** జగనన్న పిలుపుమేరకు, రామిరెడ్డి అన్న ఆధ్వర్యంలో కోవెలకుంట్లలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే అవకతవకలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా మా గళం ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. యువతకు న్యాయం జరిగే వరకు... అర్హులకు ఉద్యోగాలు దక్కే వరకు...ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు! దండు మధుబాబు వైఎస్సార్‌సీపీ దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి

## నేటి నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు 'జ్ఞాన జ్యోతి' శిక్షణ

చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించడమే లక్ష్యం



ఎటపాక, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి): మహిళా, శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు 'జ్ఞాన జ్యోతి' ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ఎటపాక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ప్రారంభమైంది. ఎటపాక సీడీపీవో పి. అరుణ, ఎంఈవో ఎస్. రాజుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఈ నెల 11, 12, 13, 22, 24, 25 తేదీల్లో కొనసాగనుంది.

**ఆటల ద్వారా అభ్యసనంపై అవగాహన**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు అవసరమైన బోధనా పద్ధతులు, ఆటల ద్వారా అభ్యసనం, బాలల సమగ్ర అభివృద్ధి, పాఠశాల సిద్ధత తదితర అంశాలపై కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా ఆసక్తికరమైన, సృజనాత్మక బోధనా పద్ధతులను వినియోగించడం, పిల్లల్లో భాషా, సామాజిక, మేధో, శారీరక నైపుణ్యాలను పెంపొందించే విధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.

**నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం**

'జ్ఞాన జ్యోతి' శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తల సామర్థ్యాలను మరింత పెంపొందించి, అంగన్వాడీ కేంద్రాలను నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలను అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## 100 మంది గర్బిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టికాహారం అందించిన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :ఆగస్టు=10 ప్రజాజ్యోతి** బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గారి ఆదేశాల మేరకు 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందజేశారు. ప్రతి నెల 9వ తేదీన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తల్లుల ఆరోగ్యం, బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం అందించడం లక్ష్యమని ఆమె తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి గర్భధారణ సమయంలో సరైన ఆహారం తీసుకోవాలంటూ గర్భిణీలకు సూచనలు ఇచ్చారు.

## డీఎస్సీ--2025 అవకతవకలపై విద్యార్థులు, యువజన విభాగం నాయకులు మరియు నిరుద్యోగులతో కదంతొక్కిన డీఎస్సీ అభ్యర్థులు




**నంద్యాల (ఆళ్లగడ్డ)ఆగస్టు=10 ప్రజాజ్యోతి** పోలీసులు అడ్డంకులు సృష్టించినా మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి భారీగా హాజరైన డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేసి డీఎస్సీలో జరిగిన అవకతవకలపై బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఈ సందర్భంగా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మర్యాద పూర్వకంగా తోటి ఎంపీ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** న్యూ ఢిల్లీలో సోమవారం సహచర తెలుగు దేశం పార్టీ (టి డి పీ) పార్లమెంట్ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను ఆయన కార్యాలయంలో కలవడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాధాన్యత, అభివృద్ధి, భవిష్యత్ దార్శనికతను ప్రతిబింబించే పుస్తకాన్ని హోంమంత్రి కి అందజేశామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ధగా డియస్ సి ఉద్యోగాల్లో అక్రమాల పై నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలంటూ

**కోవెలకుంట్ల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణం పాండురంగ స్వామి ఆలయం నుంచి నాగుల కట్ట వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి,వైఎస్సార్సీపీ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,అవుకు,కోవెలకుంట్ల,బనగానపల్లె మండల కన్వీనర్లు కాటసాని తిరుపాల్ రెడ్డి, బీవీ నాగార్జున రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు.... డియస్ సి ఉద్యోగాల్లో జరిగిన అన్యాయాల పై ఎవరైనా సంఘీభావంగా రిలే దీక్షలో పాల్గొంటారన్న ఇంగితజ్ఞానం కూడా తెలియదా బిసి జనార్ధన రెడ్డి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు సమాధానం చెప్పాలి కదా



**నీవు ఎందుకు మాట్లాడుతున్నావు బిసి....**

రిలే దీక్షలో పాల్గొన్న వారిని టెర్రరిస్ట్ లా వారి ఫోటోలు పెట్టి చూపిస్తున్నావు....అన్యాయం జరిగితే మద్దతు తెలపడం టెర్రరిజామా? లోకేష్ వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలి

**సిబిఐ ఎంక్వైరీ వేయాలి....**

నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు నేను రాజీనామా చేయాలని నీవు చెప్పినప్పుడు లేదా ప్రజాస్వామ్యం అప్పుడు నన్ను ప్రజలు గెలిపించిన విషయాన్ని మరిచిపోయావా ఇప్పుడే గుర్తుకు వస్తుందా ప్రజా స్వామ్యం 2029 ఎన్నికల్లో శాశ్వతంగా రాజకీయాల్లో నిన్ను సమాప్తం చేస్తా? ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పోరాటాలు చేసే హక్కు ఏ పార్టీ కైన ఉంటుంది ప్రతి సమస్య పై ప్రశ్నించే హక్కు ప్రతి పక్షానికి ఉందన్న సంగతి తెలియకుండానే మంత్రి అయ్యావా పేకాట ఆడేవారికి స్పోర్ట్ కోటలో టీచర్ ఉద్యోగాలు ఇస్తే....

**పిల్లల భవిష్యత్ ఏమిటి...**

విద్యార్థులు ఏమి నేర్చుకుంటారు విజన్ 2048 లో ఈ విద్యార్థులతో సంపద సృష్టిస్తావా బాబు. శ్రీశైలం రిజర్వాయర్ లో నీళ్లు ఉన్న కూడా....బీడ్లు గా పొలాలు పెట్టుకొన్న రైతులు రైతులంటే ఎందుకంత ద్వేషం రైతులకు అండగా ఉంటామన్న వైఎస్సార్సీపీ పార్టీ డియస్ సి విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు సాగిస్తాం.....

# రైతులు ,కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో జైల్ బరో. సి ఐటియు

**బనగానపల్లె:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలో సిఐటియు మరియు కార్మిక సంఘాల కేంద్ర కమిటీ పిలుపు మేరకు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన రోజున జైలు మరో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో మరియు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు సరైన రీతిలో ఇవ్వకపోవడంతో అలాగే కోట్లాదిమంది ఉన్న కార్మికులు,స్కీం వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేయకుండా అలాగే గతంలో ఉన్న చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యవసాయ కూలీలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం భరోసాగా ఉండేది. కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని నీరుగారిచేలా విబి రాంజీ పేరుతో చట్టం మార్చడం కూలీల



కడుపు కొట్టడమే అని వారు తీవ్రంగా ఖండించారు .వెంటనే రైతుల పట్ల గాని, వ్యవసాయ కూలీల పట్ల గాని, కార్మికుల పట్ల గాని వారి సమస్యలు పరిష్కారం చేయకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు రోజా రమణి, ఆటో యూనియన్ నాయకులు నాగేంద్రుడు, నాగేష్ ,నాగరాజు ,మనోహర్ మద్దయ్య మరియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన యు టి యఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 10.** పోడూరు మండలం పెనుమదం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మండల యు టి యఫ్ శాఖ ఆధ్వర్యంలో సోమ వారం 52 వ యు టి యఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల శాఖ అధ్యక్షులు కె నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో కె రామ మోహనరావు, యు టి యఫ్ పతాకాన్ని ఆవిష్కరించగా, తాళాబత్తుల వెంకటేశ్వరరావు యు టి యఫ్ గీతాలను ఆలాపించారు. ఆనాటి నుండి నేటి వరకూ ఎన్నో తమ జీవితాలు జీతాలు త్యాగాలు చేసి ఉపాధ్యాయుల సంక్షేమశీ కొరకు అనేక పోరాటాలు చేసిన అమరజీవుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఏ కె వి రామ భద్రం, జిల్లా కార్యదర్శి .ఎమ్ వి రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కె పెద్దిరాజు జి కుమారస్వామి రాజా,డి క్షేమమూర్తి



తదితరులు సంఘ ప్రాధాన్యత పై తమ సందేశాలలో తెలియచేశారు రాబోయే రోజులలో ఉపాధ్యాయ సంక్షేమశీ కొరకు జరిగే ప్రతి పోరాటానికి ఉద్యుక్తులు కావాలని పిలుపు నిచ్చారు. కంజులూరి శ్రీనివాస్, డి వి వి ప్రసాద్, పెచ్చెట్టి సత్యనారాయణ, కె కృష్ణభగవాన్,"మాచీ మూర్తి, రంగప్రసాద్, ఐ రాంబాబు, సి హెచ్ కరుణకుమారి, పెనుమదం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై జగ్గంపేటలో భారీ బైక్ ర్యాలీ

**--లోకేష్ రాజీనామా చేయాలని తోట నరసింహం,తోట రాంజీ డిమాండ్**

**--నిరుద్యోగ భృతి నిధులు వెంటనే విడుదల చేయాలని నినాదాలు**

**కాకినాడ జిల్లా ఆగస్టు 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలను నిరసిస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నిరుద్యోగ భృతి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి,మాజీ మంత్రి,మాజీ ఎంపీ తోట నరసింహం,రాష్ట్ర పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ నాయకత్వం వహించారు. జగ్గంపేట పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు కొనసాగింది. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి నిరుద్యోగులకు న్యాయం చేయాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి,నిరుద్యోగ భృతి నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ ర్యాలీలో వైసీపీ నాయకులు ఒమ్మి రఘురామ్,గుల్లా



ఏడుకొండలు,రామకుర్తి చంద్రమూర్తి,మద్దిపట్ల రామకృష్ణ చౌదరి,రావుల గణేష్ రాజా,శరకణం అచ్చిరాజు,వేగి రామకృష్ణ, పాముల చంటిబాబు,జాన్ వెస్లీ,అంబటి చిన్నా,కాపువరపు ప్రసాద్,జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ స్థాయి నాయకులు,వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

-- కోయిలకుంట్లలో భారీ ర్యాలీ కార్యక్రమానికి హాజరైన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**కోవెలకుంట్ల (అవుకు):ఆగస్టు=10 ప్రజాజ్యోతి** డీఎస్సీ--2025 అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కోయిల కుంట్ల టౌన్ కి తరలి వచ్చిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువత,విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు..బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలి గారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుచల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ రెడ్డి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి యువ నాయకులు చల్లా సాయి చరణ్ రెడ్డిలి సిద్ధం రామ్మోహన్ రెడ్డి మరియు విద్యార్థులు, నిరుద్యోగ యువత, పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు :**

డీఎస్సీ--2025 అవకతవకలపై సీబీఐ విచారణ స్పోర్ట్స్ కోటా అవినీతిపై దర్యాప్తు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిల విడుదల ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు డీఎస్సీ అభ్యర్థులకు, యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.

# రైతన్నా.. మీ కోసం.. సార్వాలో ఎల్‌నినోను ఎదుర్కొందాం






**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఆగస్టు 10:** జిల్లాలో ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అడపాదడపా వర్షాలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా సార్వా వరి పంటలో చీడపీడలు అధికమయ్యే అవకాశం ఉందని, రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనరేట్ డీడీఏ అడ్డాల పార్వతి రైతులకు సూచించారు. సోమవారం గోకవరం మండలం రంప ఎర్రవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పంటల్లో ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం, వాటిని ఎదుర్కొనే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కోరుకొండ ఏడీఏ దేవరకొండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు, శాస్త్రవేత్తలు మానుకొండ శ్రీనివాస్, భవాని ప్రసాద్, ప్రవీణ, భువనేశ్వరి, ఆనంద్, అప్పారావు హాజరయ్యారు. వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వీఏఏలు, నీటి సంఘం చైర్మన్ ఉంగరాల రాము, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు మాట్లాడుతూ, ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు వరి పంటలో ఆకునల్లి ఆశించే అవకాశం ఉందన్నారు. ఆకులు ఎర్రబడినట్లయితే నివారణకు నీటిలో కరిగే గంధకాన్ని 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు పాటించాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. డా. భవాని ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులకు అనువైన వరి రకాలను ఎంపిక చేసుకోవడం గురించి రైతులకు వివరించారు. డా. భువనేశ్వరి మాట్లాడుతూ, వరి పంటలో ఎండాకు తెగులు సోకినట్లయితే పొలంలోని పాత నీటిని బయటకు తీసి, ఆరగట్టి తిరిగి నీరు పెట్టాలని సూచించారు. నత్రజని ఎరువుల వాడకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు 20 కిలోలు వేయాలని తెలిపారు. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే కాపర్ హైడ్రాక్సయిడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. గడ్డి దుబ్బు తెగులు లేదా కాండం కుళ్లు తెగులు కనిపించినప్పుడు నివారణకు టెబ్యూకోనజోల్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. డా. ఏ. ఆనంద్ మాట్లాడుతూ, వరి పంటలో మొవ్వు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 గ్రాములు లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. డా. మానుకొండ శ్రీనివాస్ వరి పంటలో నీరు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు విపులంగా వివరించారు. రైతు శిక్షణ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎల్‌నినో నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపడుతున్న పంటల వికేంద్రీకరణ, యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. ఈ-క్రాపింగ్, పంటల బీమాపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చి, తగిన సూచనలు అందించారు.

# మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ ను దోపిడీ చేస్తున్న కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

## మెడికల్ కాంటాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ రావు

## ఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి హెచ్చరించారు




**నంద్యాల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం స్థానిక కార్మిక భవన్లో జరిగింది ఈ సమావేశానికి సుశీలమ్మ అధ్యక్ష వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రకాష్ రావు సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ హాస్పిటల్ కాలేజీల్లో శానిటేషన్ సెక్యూరిటీ టెక్నికల్ ల్యాబ్ లో పనిచేస్తున్న కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించకుండా అతి తక్కువ వేతనాలతో తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని సెలవులు ఇవ్వకుండా పని భారాన్ని పెంచి వారికి నచ్చినట్లు పనిచేయకుంటే హక్కుల గురించి మాట్లాడితే పనిలో నుండి తొలగిస్తామని బెదిరించడం ఆబ్సెంట్ వేసి జీతాలు కట్ చేయడం మెడికల్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులను బానిసల్లాగా వాడుకుంటున్నారని వేతనాల పెంపు కోసం ధర్నాలు ఆందోళన చేయకూడదని ఆంక్షలు విధిస్తూ కార్మిక హక్కులు ప్రజాస్వామ్య హక్కులను నియంతృత్వంతో అణచివేస్తున్నారని వారన్నారు. కొత్త కాంట్రాక్టర్లు భాస్కర నాయుడు వచ్చినప్పటి నుండి నంద్యాల జిల్లాలో 50 సంవత్సరాలు నిండిన అందరిని తొలగించి ఇష్టం వచ్చినట్లు వేరే వారిని ఆ పనిలో పెట్టుకుని లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ కాలేజీలో మేనేజర్ గా ఉన్న తరుణ్ సూపర్వైజర్లు మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ పై కడుపు కొట్టి దోపిడీ చేస్తున్నారని యూనియన్ మీటింగులకు వెళితే పనిలో నుండి తీసివేస్తామని హెచ్చరించడం బెదిరించడం అన్యమన్నారు శానిటేషన్ మహిళలపై పెత్తనం చేస్తున్న కాంట్రాక్టర్, మేనేజర్ తరుణ్ మరియు సూపర్వైజర్ పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి మెడికల్ అధికారులు వైద్య శాఖ మంత్రి మెడికల్ కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకొని కార్మికుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు నంద్యాల పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి ధనుంజయ మెడికల్ కాంట్రాక్టు రంగం జిల్లా నాయకురాలు తులసమ్మ స్వరూప రాణి ప్రభావతి డోన్ ప్రసాదు ఆత్మకూరు పాణ్యం నంద్యాల నుండి పాల్గొన్నారు అలాగే సెక్యూరిటీ రంగం నుండి వేణుగోపాల్ రెడ్డి బాలయ్య నాగన్న అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న ప్రధాని మోడీ గద్దె దిగాలని: ఏఐటీయూసీ నిరసన



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):**"ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ గద్దె దింగాలని ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిస్తామని, నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామ ని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని బీజేపీ అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలుపై కేంద్రం దృష్టి సారించకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకర ణ చేస్తూ, బడా కంపెనీలకు, కంపెనీలకు ఊడిగం చేస్తూ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా స్వసంత్ర పూర్వం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను బానిసలను చేసే విధంగా వ్యవహరిస్తుందని, ఈ లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని, 12వ పిఆర్సి ని అమలు చేయకుండా ఉద్యోగులను అనేక ఇబ్బందులు గురిచేస్తుందని, ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా ఆర్ఏ లు డిఏలు పెండింగ్లో ఉన్నవి, 12వ పిఆర్సి ని వెంటనే అమలు చేసి పరిష్కారం చేయాలని, ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతి ఓ పి ఎస్ నే అమలు చేయాలని, రైతుల పండించిన వ్యవసాయ ఉత్పత్తులపై అదనంగా 50% గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు రుణ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డు ఇవ్వాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, భారత్ సురక్ష బి వి జి రామ్ జి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తూ ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని సంవత్సరానికి తగినంతపని రోజులు పెంచాలని తెలియజేయ డమైనది. విద్యుత్తు, ఆర్టీసీ, మున్సిపాలిటీ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటి కరణ ఆపాలి లేని పక్షంలో ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాలను కలుపు కొని దేశవ్యాప్తంగా పోరాటా లు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నియో జకవర్గ కార్యదర్శి రామాంజ నేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు ఈశ్వరయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసయ్య, ఉపాధ్యక్షులు కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య మున్సిపల్ కాంట్రాక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇషాక్, వాసు, శాఖ కార్యదర్శి వరప్రసాద్, హమాలీ యూనియన్ నాయకులు శంకరప్ప, పెద్దయ్య, రామాంజనేయు లు, ఓబులేసు, కత్తి సీన, ఆటో యూనియన్ నాయకులు అంజి, నరేష్, కొట్టాలు సూరి, కరెంటు మీటర్ రీడర్స్ నాయకులు సుబ్రహ్మణ్యం, మహేంద్ర, సుధాకర్, ఐఎఫ్టియు నాయకులు వై నారాయణ, మల్లి, మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ నల్లంశ్రీ సూర్య చక్రధర్ గారికి ఏ ఎన్ ఎన్ తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవ అవార్డు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు కి ప్రతిష్ఠాత్మక అవార్డు.. ఘన సన్మానం దేవాదాయ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ... తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ... భక్తులు, ఆలయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్న డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు కి ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. 1989లో ప్రభుత్వ సేవలోకి అడుగుపెట్టిన ఆయన... అంచెలంచెలుగా ఎదుగుతూ వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. తన పనితీరు, అనుభవం, నిబద్ధతతో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన సమయంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన... అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో అదనపు బాధ్యతలు చేపట్టి తన సేవలను కొనసాగిస్తున్నారు. పదవి ఏదైనా... బాధ్యత ఎంత పెద్దదైనా... పని పట్ల నిబద్ధత, సేవ పట్ల అంకితభావం ఆయనలో ఎప్పుడూ ఒకే విధంగా కొనసాగడం ఆయన ప్రత్యేకత. అధికారిగా తన విధులను నిర్వర్తించడంతో పాటు... తోటి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలోనూ ముందుండటం ద్వారా వారి విశ్వాసాన్ని పొందారు. ఉద్యోగ సంఘాల నాయకుడిగా సుదీర్ఘకాలం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. ఆయన సేవలను, కృషిని గుర్తిస్తూ అందించిన ఈ అవార్డుతో పాటు... ఛానల్ యాజమాన్యం కూడా శ్రీ నల్లం సూర్య చక్రధర రావు గారిని ఘనంగా సత్కరించింది. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారులకు లభించే గుర్తింపు మరింత మందికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా దేవాదాయ శాఖలో ఆయన సేవలు మరింత విస్తరించాలని... భక్తులకు, ఆలయాలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని... భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ...శ్రీ నల్లం సూర్య చక్రధర రావు గారికి హృదయపూర్వక అభినందనలు... శుభాకాంక్షలు. తెలియజేయడం జరిగింది

# బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు ఘనంగా జరిగిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి గారి పుట్టిన రోజు వేడుకలు





బనగానపల్లె:ఆగస్టు=10 ప్రజాజ్యోతి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమంలో అత్తర్ జాహిద్ హుస్సేన్,అబ్దుల్ ఖైర్, అబ్దుల్ ఫైజ్,సిద్ధం రెడ్డి రామ్ మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి, పాం రెడ్డి సుదర్శన్ రెడ్డి, ఎర్ర గుడి రామసుబ్బా రెడ్డి, సురేష్ కుమార్, గోపవ రం గోపాల్ రెడ్డి,గడ్డం అమీర్, మమ్మద, సాదక్ హుస్సేన్, కటిక కరిముల్లా,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు

# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అంకితభావంతో పనిచేసిన నాయకుడు చెరువు నాగరాజు మాదిగ

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చెరువు నాగరాజు సంతాప సభ



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అంకిత భావం తో పనిచేసిన నాయకుడు కీర్తిశేషు లు చెరువు నాగరాజు మాదిగ అని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ అన్నారు. సోమవారం గుంతకల్లు పట్టణంలోని పాత గుంతకల్లు లో చెరువు నాగరాజు పెద్దకర్మ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు చెరువు నాగరాజు సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు సి. నరసింహు లు మాదిగ, సీనియర్ నాయకులు లాలప్ప, నియోజకవర్గ అధ్యక్షులు ఎల్లిపాయల ఆనంద్, గుంతకల్లు మండల అధ్యక్షులు మంజునాథ్ మాదిగ, కళ్యాణదుర్గం ఎంఎస్పి కన్వీనర్ మందలపల్లి రాయుడు మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జి సవరప్ప మాదిగ, గుంతకల్లు పట్టణ, యువకు లు పాల్గొని చెరువు నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం హరిగోపాల్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జాతి బిడ్డల భవిష్యత్తు కోసం చెరువు నాగరాజు మాదిగ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ మరియు గ్రామాలలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తన సొంత నిధులతో ప్రచారాలు నిర్వహిస్తూ ఎస్సీ వర్గీకరణ ఫలాల గురించి పట్టణ, పల్లెల్లో మన జాతి బిడ్డలను చైతన్యం చేస్తూ, మహాస భలకు, ధర్నా కార్యక్రమా లకు జాతి బిడ్డలను ఏకం చేసే వారిని ఆయన పోరాటాలు, సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, ఆయన సేవల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కొనసాగిస్తారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని సభాముఖంగా తెలియజేయడం జరిగింది.

# విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర టిడిపి కార్యదర్శి పర్వత సురేష్...**
**కేజీబీవీలో దోమతెరలు, విద్యామిత్ర కిట్ల పంపిణీ**



**శంఖవరం: ఆగస్టు 10, (ప్రజా జ్యోతి న్యూస్):**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పర్వత సురేష్ అన్నారు. శంఖవరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో దోమతెరలు, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్వత సురేష్ విద్యార్థులకు దోమతెరలు, విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కేజీబీవీలో విద్యార్థులకు మంచి ఆహారం, అవసరమైన వసతులు అందిస్తూ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పర్వత సురేష్ సూచించారు. సరైన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. దోమల నుంచి రక్షణ పొందేందుకు దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. మండల వైద్యాధికారి ఎస్.ఎస్. రాజీవ్ కుమార్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే అనారోగ్య సమస్యలు, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమతెరల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారు విద్యపై మరింత శ్రద్ధ చూపేందుకు అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్‌పర్సన్ శ్రీమతి ఏ. అనూష, కేజీబీవీ ప్రిన్సిపాల్ బాలా మణి కుమారి, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆలయ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధిపై భారత పార్లమెంట్ లో ప్రశ్నించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** గత ఐదేళ్లలో నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంతో సహా ఆలయ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి కోసం, దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ, పర్యాటక సౌకర్యాలు, వారసత్వ సంరక్షణ, భద్రత, ఇతర పర్యాటక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తీసుకున్నచర్యలు, ప్రతిపాదించిన చర్యల వివరాలపై సోమవారం భారత పార్లమెంట్ దృష్టికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు. గత ఐదేళ్లలో శ్రీశైలంలో పర్యాటక మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేయబడిన, విడుదల చేయబడిన, వినియోగించబడిన కేంద్ర సహాయానికి సంబంధించిన పథకాల వారీగా సంవత్సరాల వారీగా వివరాలు ఇవ్వాలని, ప్రభుత్వం శ్రీశైలాన్ని ఏదైనా ప్రస్తుత లేదా ప్రతిపాదిత ఆలయ/ ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లో చేర్చాలని ప్రతిపాదిస్తోందా, ఒకవేళ ప్రతిపాదిస్తుంటే, దానికి సంబంధించిన వివరాలు, కాలపరిమితిని తెలపండని కోరారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నకు సమాధానం ఇస్తూ.పర్యాటక ఉత్పత్తుల అభివృద్ధి, ప్రోత్సాహం ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీ) పరిపాలనలచే చేపట్టబడుతుందని. అయితే, పర్యాటక మంత్రిత్వ శాఖ, తీర్థయాత్రల పునరుజ్జీ వనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి కార్యక్రమం (ప్రషాద్) వంటి తన వివిధ పథకాల కింద,స్వదేశ్ దర్శన్ (యస్ డి), స్వదేశ్ దర్శన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశవ్యాప్తంగా పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలు, అనుభవాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రయత్నాలకు తోడ్పాటునిస్తాయన్నా రు.పర్యాటక ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం ఒక నిరంతర ప్రక్రియ. అందిన ప్రతిపాదనలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి, నిర్దేశించిన షరతులను నెరవేర్చడం, నిధుల లభ్యతకు లోబడి అటువంటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు.మంత్రిత్వ శాఖ తన ప్రసాద్ పథకం కింద 'శ్రీశైలం ఆలయ అభివృద్ధి' అనే ప్రాజెక్టును రూ.43.08 కోట్ల వ్యయంతో మంజూరు చేసిందని. మొత్తం రూ.43.08 కోట్ల నిధులను విడుదల చేసి, వినియోగించడం జరిగిందని. సదరు ప్రాజెక్టు పూర్తయిందన్నారు.సదరు ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేయబడిన ప్రధాన అంశాలలో విద్యుద్దీకరణ, పర్యాటక సౌకర్యాల కేంద్రం, దుస్తులు మార్చుకునే గదులు, పార్కింగ్, ర్యాంప్, టాయిలెట్ కాంప్లెక్స్‌లు, తాగునీటి సౌకర్యం, రహదారి అభివృద్ధి పనులు మొదలైనవి ఉన్నాయని కేంద్ర మంత్రి సమాధానం చెప్పారు.

# పంచాయతీ కొబ్బరి చెట్ల ఆదాయం ఎవరి జేబులోకి?

**36 ఏళ్లుగా రూ.లక్షల ఆదాయం జమ కాలేదని ఆరోపణ.. కలెక్టర్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు**



**,శంఖవరం, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి న్యూస్)**మండల కేంద్రమైన శంఖవరం గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ భూమిలో ఉన్న కొబ్బరి చెట్ల ఆదాయం గత 36 ఏళ్లుగా పంచాయతీ ఖాతాలో జమ కాలేదని శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆరోపించింది. మండలంలోని శంఖవరం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామకంఠం, ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నంబర్ 124/3లో సుమారు 0.84 సెంట్ల భూమిలో 56 కొబ్బరి చెట్లు ఉన్నాయని, వీటి ద్వారా వచ్చే ఆదాయం 1989 సంవత్సరం నుంచి నేటి వరకు పంచాయతీ ఖాతాలో జమ కాలేదని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. పంచాయతీకి చెందిన ఆస్తి ద్వారా వచ్చే ఆదాయాన్ని కొంతమంది పెత్తందారులు, ఆక్రమణదారులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకుంటూ పంచాయతీ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి పంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని రాబట్టడంతో పాటు, సంబంధిత ఆస్తిని పంచాయతీ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు తొలిసారిగా జూన్ 1, 2026న శంఖవరం ఎంపీడీవో, తహశీల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, ఈఓ పీఆర్అండ్ఆర్డీ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్వయంగా వినతిపత్రాలు అందించడంతో పాటు స్పీడ్ పోస్టు, అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా కూడా ఫిర్యాదులు పంపినట్లు పేర్కొన్నారు. అయితే ఫిర్యాదు చేసి 60 రోజులు దాటినా సర్వే నంబర్ 124/3లోని కొబ్బరి చెట్లను పంచాయతీ ఆధీనంలోకి తీసుకోవడం, వాటి ఆదాయాన్ని పంచాయతీ ఖాతాలో జమ చేయడం, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించడం వంటి చర్యలు చేపట్టలేదని సంఘం ఆరోపించింది. ఫిర్యాదుపై అధికారులు స్పందించడంలో జరుగుతున్న జాప్యంపై అనుమానాలు వ్యక్తం చేసింది. శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ మాట్లాడుతూ.. గత 36 సంవత్సరాలుగా పంచాయతీకి రావాల్సిన ఆదాయం జమ కాకపోతున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ ఫిర్యాదు చేసిన తర్వాత కూడా తగిన చర్యలు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇది అధికారుల అలసత్వమా, మరేదైనా కారణమా అన్నది విచారణలో తేలాల్సి ఉందన్నారు. పంచాయతీకి చెందిన భూమి, చెట్లపై సమగ్ర సర్వే నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. సర్వే, చెట్ల స్వాధీనం వేలం ప్రక్రియ పేరుతో కాలయాపన చేయకుండా పంచాయతీ ఆస్తులను వెంటనే పరిరక్షించాలని ఆయన కోరారు. నిబంధనల ప్రకారం కొబ్బరి చెట్లను బహిరంగ వేలం నిర్వహించి, తద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ వ్యవహారంపై సోమవారం ఆగస్టు 10న కాకినాడ జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి సేవా సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, కార్యవర్గ సభ్యుడు బొమ్మిడి సత్యనారాయణ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదుపై జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ శంఖవరం ఎంపీడీవో ద్వారా సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులు, భూమి వివరాలు, కొబ్బరి చెట్ల ఆదాయం తదితర అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. సమస్యను 90 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సర్వే నంబర్ 124/3 భూమి, అందులోని కొబ్బరి చెట్లపై సమగ్ర విచారణ జరిపి, పంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని లెక్కించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించాలని గ్రామ అభివృద్ధి సేవా సంఘం కోరింది. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే పంచాయతీ ఆదాయానికి నష్టం కలిగించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## ఊరంతా కలిసికష్టపడ్డారు!..

**ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ సహాయం పొందారు!..**



**ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ!.. వి.ఆర్.పురం,ఆగస్టు10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఊరంతా కలిశారు. రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. గుర్రంపేట, గ్రామస్తులు స్వచ్ఛందంగా చేసుకున్న రోడ్డు మరమ్మతులు మరియు పరిసరాలు శుభ్రతలుకు మెచ్చి ఆ గ్రామస్తులకు ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ అండగా ఉండి గొంజా ఆధ్వర్యంలో గ్రామస్తులకు,అద్భుతమైన సహకారం అందించారు. 200 మందికి కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదన్ రావు,చేతుల మీదుగా కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదానంద్వారా ఊరుశుభ్రపరచుకోవడం,అదేవిధంగా రాత్రి, పగలు, మన ఊరికి, చేరుకునే రహదారిని ఇరువైపులా శ్రమదానంతో రోడ్డును,క్లీన్ గా చేసుకోవడంమంచి పరిణామమని,కొనియాడారు. ఈకార్యక్రమంలోఏ.ఎస్.డి.ఎస్,సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ కోవ్వాసి ప్రసాదు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి నేరపట్టి,ఎన్.ఎఫ్,కోఆర్డినేటర్ గొర్రె ముత్యాలరావు,ప్రోగ్రాం మేనేజర్ సాత్విక్,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

**బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ ఉమామహేశ్వర్**




**బాపట్ల ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులను బాధితులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే పిజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోడూరులో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు, 10.** పోడూరు గ్రామంలోని రజక పేటలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తనిఖీ జరిపారు. 3-6 సంవత్సరముల లోపు వయసుగల చిన్న పిల్లలకు ప్రీస్కూలు విద్య అమలు చేస్తున్న తీరును, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అనుసరించి పిల్లలకు పౌష్టికాహారం ఇస్తున్నారా అను విషయాలను తహసీల్దార్ పరిశీలించారు. చిన్న పిల్లల యొక్క ఆరోగ్యము మరియు వారిలోని చురుకుదనం/ మానసిక పెరుగుదల తెలుసుకోనుటకు ప్రభుత్వం నిర్దేశించిన "నవ చేతన" యాప్ యొక్క పనితీరును పిల్లల మైల్డ్ స్టోన్, ఏజ్ బాండ్ వంటి విషయాలు స్వయముగా పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ పని తీరు తహసీల్దార్ సంతృప్తికరంగా ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు. అంగన్వాడీ సూపర్వైజర్ హసీనా, విఆర్ఓ వర్మ, అంగన్వాడి టీచర్, ఆయా తహసీల్దార్ వెంట ఉన్నారు.

## చందోలు దాహార్తికి ఎమ్మెల్యే భరోసా

**తాగునీటి వసతుల కోసం రూ.7.50 లక్షలు మంజూరు**



**బాపట్ల ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** చందోలు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చొరవ చూపారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఆయనకు స్థానికులు తాగునీటి ఇబ్బందులను వివరించారు. గ్రామస్తుల సమస్యను విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన పైప్‌లైన్లు, ఫిల్టర్ పాయింట్ల ఏర్పాటుకు రూ.7.50 లక్షలు మంజూరు చేశారు. సమస్యను తెలుసుకున్న వెంటనే నిధులు కేటాయించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ 33 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

ఫిర్యాదులపై తక్షణ స్పందన.. సత్వర న్యాయానికి ఎస్పీ ఆదేశాలు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఆగస్టు 10:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం (పీజీఆర్ఎస్)" కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల ఫిర్యాదులు, అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలు, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేటి పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం కార్యక్రమం లో మొత్తం 33 ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు, చీటింగ్ కేసులు, కొట్లాటలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## అనాధ పిల్లల సంక్షేమం కోసం మిషన్ వాత్సల్య..



మాట్లాడుతున్న సూపర్వైజర్ సుశీల...

**చాగలమర్రి , ఆగస్టు 10 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** తల్లిదండ్రులు చనిపోయిన, తండ్రి చనిపోయిన అనాధ పిల్లల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రారంభించడం జరిగిందని ఐసిడిఎస్ చాగలమర్రి మండల సూపర్వైజర్ సుశీల తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అనాధ పిల్లలకు నెలకు 4 వేలు చొప్పున నెల నెలకు పిల్లల తల్లి ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల వయసు వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ పథకం తల్లి తండ్రి లేని పిల్లలకు, కుటుంబంలో ఎవరో ఒకరు లేని పిల్లలకు, విడాకులు తీసుకున్న వారి పిల్లలకు, యాసిడ్ బాధిత పిల్లలకు, ప్రాణాంతక వ్యాధిగ్రస్తుల పిల్లలకు వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకానికి పిల్లల వయసు 2026 మార్చి 31 నాటికి 18 ఏళ్ల లోపు ఉండాలన్నారు. 18 సంవత్సరాల వరకు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. దరఖాస్తులను అందజేసేందుకు స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడీ టీచర్ ను సంప్రదించాలని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ను సంప్రదించాలని, మండల పరిధిలో సూపర్వైజర్ ను అడిగి తెలుసుకుని దరఖాస్తు చేయాలన్నారు.

## రాష్ట్ర కన్నడ విద్యార్థులను కర్ణాటక ప్రభుత్వం ఆదుకోవాలి



**హోళగుంద, ఆగస్టు 10, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆంధ్ర రాష్ట్రంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో కన్నడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని కన్నడ ఉపాధ్యాయులు దొడ్డబసప్ప కర్ణాటక ప్రభుత్వ ప్రణాళికా శాఖ కార్యదర్శి డాక్టర్ త్రిలోకచంద్ర, ఐ.ఏ.ఎస్ కు బెంగళూరులో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలలోని కన్నడిగులు రోజువారీ ఎదుర్కొంటున్న విద్యా, సాంస్కృతిక, ఉపాధి మౌలిక సదుపాయాల సమస్యలను అదనపు ప్రధాన కార్యదర్శి ద్వారా కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. అదేవిధంగా శాఖల వారీగా ఉన్న సమస్యల గురించి చర్చించి, తగిన చర్యలు తీసుకోవాలని సరిహద్దు ప్రాధికార కార్యదర్శి ప్రకాశ్ మత్తిహళ్ళి కి ఆదేశాలు జారీ చేశారు. పొరుగు రాష్ట్రాల కన్నడ మాధ్యమ పాఠశాలలకు అతిథి ఉపాధ్యాయుల నియామకం, పొరుగు రాష్ట్రాల కన్నడ విద్యార్థులకు కర్ణాటకలోని మొరార్జీ, రాణి చెన్నమ్మ తదితర వసతి గృహాల్లో (హాస్టళ్లు) ప్రవేశం, తరగతి గదుల,గ్రంథాలయ, కన్నడ భవన నిర్మాణం, ఉన్నత విద్యలో రాష్ట్ర విద్యార్థులతో పాటు పొరుగు రాష్ట్రాల వారికి సమాన అవకాశాలు, పొరుగు రాష్ట్రాల కన్నడిగులకు 5% ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా నిబంధనల సవరణ, మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వచ్చే పొరుగు రాష్ట్రాల కన్నడ విద్యార్థులు జర్నలిస్టులకు మన రాష్ట్ర ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణించడానికి రాయితీ పాస్ వ్యవస్థ కల్పించేలా సంబంధిత శాఖల కార్యదర్శులు తమ తమ శాఖల ద్వారా ప్రతిపాదనలను గౌరవ ప్రధాన కార్యదర్శి గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలని అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు.

# అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలి

**బాపట్ల ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల సంఖ్య కంటే.. వాటికి లభించే పరిష్కారమే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా ఐఏఎస్ స్పష్టం చేశారు. ఒకసారి పరిష్కరించిన సమస్యపై మళ్లీ అర్జీ రాకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 132 మంది అర్జీదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఇన్‌చార్జి డీఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్నలతో కలిసి అర్జీలను స్వీకరించారు. అర్జీ అందుకోవడంతో అధికారులు తమ పని పూర్తయినట్లు భావించరాదని, సమస్యకు పరిష్కారం చూపే వరకు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు అర్జీదారుడి అవసరాన్ని అర్థం చేసుకుని, నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన పరిష్కారం అందించాలని చెప్పారు. పరిష్కారం కోసం ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. పీజీఆర్ఎస్‌కు వచ్చిన దివ్యాంగులు, వృద్ధుల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణ చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. నాణ్యమైన పరిష్కారానికి గుర్తింపు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మెరుగైన పనితీరు కనబరిచిన కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లును కలెక్టర్ ఈ సందర్భం గా సత్కరించారు. శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు సరైన పరిష్కార మార్గాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటించడం వల్లే ఈ గుర్తింపు లభించిందని, అధికారులు, సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.విజయమ్మ, డీపీఓ ఎల్.ప్రభాకర్ రావు, సీపీఓ ఏ.ఎస్.రాజు, డీఈఓ శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీసీహెచ్ఎస్ పద్మావతి, డీటీసీ పరంధామరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం విమల, జీఎం డీఐసీ రామకృష్ణ, జిల్లా ట్రెజరీ అధికారిణి పద్మావతి, డీఎస్ఓ జగన్మోహన్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, బీసీ శాఖ అధికారి శివలీల, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి, మత్స్యశాఖ ఏడి గాలిదేవుడు, ఏపీఎస్పీడీసీఎల్ ఆంజనేయులు, భూ రికార్డ్స్ ఏడి సాంబశివరావు, సర్వశిక్ష అభియాన్ పీవో శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## డీఎస్సీ అక్రమాలపై కోన రఘుపతి సమరం

### భారీ నిరసన ర్యాలీ ప్రభుత్వానికి డిమాండ్ల పత్రం



**బాపట్ల ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ స్థాయి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం మార్గంలోని ఫ్లైఓవర్ కింద నుంచి పటేల్ నగర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోన రఘుపతి డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, నిధుల కోసం విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోన రఘుపతి పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నేల బెలుం లో భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామికి సోమవారం పూజలు.



బనగానపల్లె(కొలిమిగుండ్ల)

**ఆగస్టు 10 ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండలంలోని బందరులపల్లె గ్రామ సమీపంలో గల నేల బెలుం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి స్వామి భక్తులచే శ్రీ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు పూజలు నిర్వహింప చేశారు. భ్రమరాంబ మాతకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కావడంతో ఉమ్మడి కర్నూల్. నంద్యాల. కడప. నెల్లూరు. అనంతపురం. జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నేల బెలుం మల్లేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి ఆగస్టు 10** మండలంలోని పలు గురాళ్ల పల్లె, మల్లేపల్లె, మడుమాల సచివాలయాలను సోమవారం ఎంపీడీవో రామచంద్రారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉద్యోగుల హాజరు పట్టిక,రికార్డ్ లను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,జరిగిన పనులను పరిశీలించారు. ఈకార్యక్రమాల్లో పి ఆర్ ఏఈ మురళీధర్ రెడ్డి,ముడుమాల మాజీ సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి,తెదేపా నాయకుడు లగసాని గంగరాజు తో సహా పంచాయతీ అభివృద్ధి అధికారులు,సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి

రైతులకు వ్యవసాయ కళాశాల ఎల్‌నినో కంబాట్ టీమ్ సూచనలు




**బాపట్ల ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని బాపట్ల వ్యవసాయ కళాశాల ఎల్‌నినో కంబాట్ టీమ్ శాస్త్రవేత్తలు సూచించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం సొలస, లింగారావుపాలెం, కొండవీడు, చెంగిజ్‌ఖాన్ గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పంటల కీలక దశల్లో నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకోవాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటలు పప్పుధాన్యాల సాగుతో నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. ప్రత్తిలో పేనుబంక, పచ్చదోమ, తామరపురుగు, తెల్లదోమ, పిండినల్లి, ఎర్రనల్లి వంటి రసం పీల్చే పురుగులను గుర్తించి శాస్త్రవేత్తల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విభాగాధిపతి డా.ఎస్. ఆర్. కోటేశ్వరరావు, వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డా.కె.సుశీల, విస్తరణ విభాగ ప్రొఫెసర్ డా.మండవ శ్రీనివాసరావు, ప్లాంట్ పాథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎన్. కిరణ్ కుమార్, సేద్య విభాగ శాస్త్రవేత్తలు డా.అరుణ, డా.ఎర్నాయుడు, యడ్లపాడు మండల వ్యవసాయాధికారి ఏ.హరిప్రసాద్, విలేజ్ అసిస్టెంట్ గోపి, పీహెచ్‌డీ విద్యార్థులు దివ్య, తన్విత, సోమి, సాయి ప్రసాద్, అరుణ్, ఆర్.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇంకా కాస్త ఆకట్టుకునేలా, ప్రజా జ్యోతి పత్రిక స్టైల్‌లో మరింత చిన్నగా కూడా మార్చవచ్చు.

## ఇండియన్ గ్యాస్ అందించాలని తహసిల్దార్ కు వినతి




**హోళగుంద, ఆగస్టు 10, ప్రజా జ్యోతి న్యూస్ -** గత కొన్ని నెలలుగా ఇండియన్ గ్యాస్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత లబ్ధిదారులకు వెంటనే సంబంధిత ఏజెన్సీ అధికారులు గ్యాస్ అందించాలని మిత్రపక్షాల పార్టీలు వైఎస్ఆర్సిపి, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారుల ఖాళీ గ్యాస్ సిలిండర్లతో తహసిల్దార్ లక్ష్మి రాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు ఎంపీపీ తనయుడు ఈసా, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, కాంగ్రెస్ నాయకులు మంగయ్య, వైసీపీ సీనియర్ నాయకులు శేషప్ప మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్యాస్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ అధికారులు లబ్ధిదారులకు గ్యాస్ అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆదోనిలో ఉన్న గ్యాస్ గోడన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కే రంగన్న, వెంకన్న,హినహిత్, సలాం సాబ్,మస్తాన్ వలి,వెంకటేష్,మహిళలు వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదివిమంచి మార్కులు సాధించడం మీబాధ్యత!..

### పై చదువులకు ప్రోత్సాహించి సహాయసహకారాలు అందించడం మాబాధ్యత!..

### పి.ఫోర్, కార్యక్రమంలో ఆర్థిక చేయూత!..

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..





**వి.ఆర్.పురం, ఆగష్టు10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**చదవడం మంచి మార్కులు, సాధించడం మీబాధ్యత, పై చదువులకు ప్రోత్సహించి సహాయ సహకారాలు, అందించడం మా బాధ్యతని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హాక్కుల రక్షణకమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, సూచించారు. సోమవారం, పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లి, ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన బాలికలకు, ఇంటర్ లో, ఎక్కువ మార్కులు, ర్యాంకులు, వచ్చినవిద్యార్థులకు చేయూత, మంచిమార్కులు సాధించి, పై చదువులు రాణించాలంటే ఆర్థిక ఇబ్బందుల ఎదుర్కొంటున్న అమ్మాయిలకు నేనున్నాను అంటూ ఏ.ఎస్.డి. ఎస్,సంస్థ, ముందుకు వచ్చి"పి ఫోర్"కార్యక్రమంలో భాగంగాఆర్థికంగా సపోర్ట్ అందించడం జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు,పేర్కొన్నారు. చైల్డ్ మ్యారేజెస్ తగ్గించాలని ఆడపిల్లల చదువుకు అందరూ సహకరించాలని చదువుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని స్టూడెంట్స్ మరియు వారితల్లిదండ్రులతో ముఖాముఖి చర్చించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి పంచాయతీ సెక్రెటరీ దుర్గాప్రసాద్, ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# డీఎస్సీ అవినీతి అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి






**బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** డీఎస్సీలో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, డీఎస్సీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గుంతకల్లులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే వై వెంకట రామి రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాను సారం ఆగస్టు 6, 7, 8 తేదీల్లో డీఎస్సీ అవినీతి, అక్రమాలకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిం చడం జరిగిందని, డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, డీఎస్సీ నియామకాల్లో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నైరుతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ, మండల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, యువజన విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరువెంగళనాథస్వామికి తాగునీటి బోరు వితరణ.......



**చాగలమర్రి , ఆగస్టు 10( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమరి పట్టణ శివారులోని నారాయణ పల్లె రస్తాలో ఉన్న శ్రీ తిరువెంగళనాథ స్వామి దేవాలయం వద్ద దేవాలయం వద్దకు వచ్చి పోయే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్యవైశ్య నాయకుడు క్రిష్టం లోకేష్ ఆదివారం మంచినీటి బోరు వేయించారు. దేవాలయ ప్రాంగణంలో కృష్ణం లోకేష్ దేవాలయ అభివృద్ధిని ఆకాంక్షించి మంచినీటి వసతి కోసం బోర్ ను తన సొంత ఖర్చులతో వేయంచడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు స్వామివారి అనుగ్రహంతో ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వారికి హిందూ సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు సల్లా నాగరాజు తెలిపారు. ఇంకా ఎవరైనా భక్తులు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని సల్లా నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో హిందు ఐక్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కనీస వేతనం ?31,000 ఇవ్వాలి

**: పోరుమామిళ్లలో సిఐటియు 'జైలు భరో' ఉధృతం**




**పోరుమామిళ్ల ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్లలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజనం మరియు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం ?31,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో 'జైలు భరో' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి పంచాయతీ ఆఫీస్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. భైరవప్రసాద్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఒకవైపు నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటుతుంటే కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇవ్వడం దారుణమన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని, పనివేళలను 12 గంటలకు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు మేరీ, జ్యోతి మాట్లాడుతూ... గతంలో సమ్మె సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు తమ సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కొత్తగా తీసుకొచ్చిన 'నవచేతన' యాప్‌ను రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు ?700 కూలీ ఇవ్వాలని, ప్రతి ఒక్కరికీ 10,000 సామాజిక భద్రత పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమయ్య, నాయకులు రేణుకాదేవి, వాణి, సుధా, ఇసాక్, వీరయ్య, ఆలీబాషా, రత్నం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో రైల్ రోకో

**క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 రైలు రోకో సందర్భంగా గుంతకల్లు తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ వద్ద ట్రైన్ అడ్డుకున్న సిఐటియు నాయకులు.. అరెస్టు చేసిన రైల్వే పోలీసులు**



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తిమ్మనచర్ల రైల్వే స్టేషన్ వద్ద సిఐటియు నాయకులు రైల్ రోకో నిర్వహించి, రైలను అడ్డుకున్నారు. రైల్ రోకో నిర్వహిస్తున్న సిఐటియు నాయకులను రైల్వే పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సాకేనాగరాజు మాట్లాడు తూ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనలు 31000 .. రూ ఇవ్వాలని.. నాలుగు లేబర్ కోడు రద్దు చేయాలని. అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులపై 50 శాతం కలిపి మద్దతు ధర ఇవ్వాలి. ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలి. రోజుకు రూ. 700 కనీస వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిం చాలి. స్టీల్ ప్లాంట్, విద్యుత్తు ఆర్టీసీ, మున్సిపా ల్టీలతో సహా ప్రభుత్వ రంగంలో ప్రైవేటీకరణ విధానాలు ఆపాలి. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి. వెంకటేష్, తిమ్మప్ప, ఆటో శివ, కట్టుబడి మోహన్, సి. రాము, ఆర్టీసీ రాము, దేవేంద్ర, చంద్ర, మహేష్, నాని సుంకన్న రమంజి తదితరులు పాల్గునారు.

## ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మించాలని మున్సిపల్ ఇంజనీర్ కి ఆర్డీఎస్ నాయకులు వినతి



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని దోనిముక్కల రోడ్డు, ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మించాలని సోమవారం రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్, ఇందిరమ్మ కాలనీలో ఆర్డిటి మరియు ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇప్పటికి దాదాపు 20 సంవత్సరాలు పూర్తయింది. ఇక్కడ నివసించే వారిలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) మరియు అణగారిన వర్గాల ప్రజలే అధిక సంఖ్యలో ఉన్నారు. మా కాలనీ ఏర్పడి ఇప్పటికి 20 సంవత్సరాలవుతున్న ప్పటికీ, ఇప్పటివరకు కనీస మౌళిక వసతులు నోచుకోలే దు. ముఖ్యంగా కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీలు (మురుగు కాలువలు) లేకపోవడం అక్కడ ప్రజలకు తీవ్ర సమస్యగా మారింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరంతా ఇళ్ల ముందే నిలిచిపోయి, రోడ్లపై ప్రవహిస్తోంది. దీనివల్ల దుర్వాసన వెదజల్లుతూ, దోమలు విపరీతంగా పెరిగి కాలనీ ప్రజలు (ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు) టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నా రు. కావున మా కాలనీ ప్రజల దుస్థితిని దయతో అర్థం చేసుకుని తక్షణమే స్పందించి ఈ కాలనీలో శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలను నిర్మించి ప్రజల కష్టాలను తీర్చ వలసినదిగా కోరడమై నది. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో దాసరి రవికుమార్ బి.పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా యూటీఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు:** యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గొల్లప్రోలు లో ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు దాడి పద్మనాభం సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు చేదులూరి సూరిబాబు ఆవిర్భావ దినోత్సవ సందేశాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు గడుస్తున్నా, ప్రభుత్వం ఇంతవరకు నూతన పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం సరికాదన్నారు. తక్షణమే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి 2010 ఏప్రిల్ నెలకు ముందు నియమితులైన ఉపాధ్యాయులు కూడా టెట్ పాస్ కావాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, విద్యా హక్కు చట్టం సెక్షన్ 23 (1) కి రాజ్యాంగ సవరణ చేయించడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈలోగా ప్రస్తుతం జరుగుతున్న టెట్ పరీక్షలో కనీస అర్హత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిశెట్టి సీతారామరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి నాగేశ్వరరావు, గొల్లపల్లి సూర్యనారాయణ మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడసాని వెంకట సత్యనారాయణ, గెడ్డమూరి ఈశ్వరరావు, వానపల్లి విజయ శంకర్, బుద్ధరాజు ధర్మరాజు పాల్గొన్నారు. అలాగే ఎస్. సురేష్ కుమార్, ఏ. కామేశ్వరరావు, ఎం.వి. ప్రభాకరరావు, దాసం శ్రీనివాసు, షేక్ అమీరున్నిసా, కె. సుజాత, బి. నాగబాబు, సిహెచ్. గంగాధర్, వానపల్లి సూర్యం, డి. వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, సంఘ నాయకులు సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు ఆగస్టు 10:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రానికి చెందిన టిడిపి కార్యకర్త సైకిల్ షాప్ మహమ్మద్, సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి, మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యంగ్ ఇండియా భాష, బ్రెడ్ సికిందర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, సి డి సి దాదు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ,శ్రీ కొలపురమ్మ ఆలయానికి 50 వేల విరాళం



**హోళగుంద, ఆగస్టు 10,ప్రజా జ్యోతి న్యూస్:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ఈ నెల 26వ తేదీన శ్రీ లక్ష్మమ్మ,శ్రీ కొలపురమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు 50 వేల నగదును తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఈ గోవింద్ గౌడ్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆహ్వానాన్ని స్వీకరించిన గోవింద్ గౌడ్ ఎల్లార్తి గ్రామంలో శ్రీ లక్ష్మమ్మ, శ్రీ కొలపురమ్మ ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. గోవింద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో ఆలయాలను నిర్మాణం చేపట్టడం ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు దోహదపడతాయని అన్నారు. ఆలయ నిర్మాణం వంటి పవిత్రమైన కార్యక్రమాలకు అండగా నిలిచి, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం చాటిన గోవింద్ గౌడ్ కు, తనయుడు రాజేంద్ర గౌడ్ కు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 26న జరిగే విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషిరెడ్డి, నాగరాజ్ గౌడ, దానప్ప,సర్దార్, భందేప్ప ,మల్లెషప్ప,ఎల్లార్తి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు

## ఎలినీనో అవగాహన మరియు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన...ఏవో శేషాద్రి




**కౌతాళం ఆగస్టు 10 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం వివిధ గ్రామాలలో ఎల్ నినో ప్రభావం మీద ప్రాంతీయ వ్యవసాయం పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు మరియు కౌతాళం మండల వ్యవసాయ అధికారి మరియు ఉద్యాన అధికారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసంలో భాగంగా ఎల్ నినో అవగాహన సమావేశాలు మరియు క్షేత్ర సందర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కౌతాళం మండలంలోని ఎరిగేరి,కామవరం, ఉరుకుంద మరియు చిరుతపల్లి ఆర్ఎస్కె పరిధిలోని వివిధ గ్రామాలలోని పంటలను సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగింది. వర్షాలు ఆలస్యమైన ఈ సమయంలో ఏఏ పంటలను వేసుకోగలము అనే అంశాలపై రైతులను సన్నద్ధం చేయడం జరిగింది. ఆగస్టు చివరి వారం వరకు వర్షాలు ఆలస్యం అయితే తక్కువ కాల పరిమితి కలిగిన పంటలైన అలసందలు,పెసలు, జొన్నలు,సజ్జలు, కొర్రలు,రాగులు వంటి చిరుధాన్యాలని మరియు పప్పు ధాన్యాల పంటలను వేసుకొని రైతులు తమ పొలాలను ఖాళీగా ఉంచకుండా తదుపరి రబీలో సన్నద్ధమవ్వాల్సిందిగా కోరడం జరిగినది. ప్రస్తుతం పొలాల్లో ఉన్నటువంటి పత్తి, మిరప మరియు కంది వంటి పంటలలో వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. పత్తిలో మెగ్నీషియం సల్ఫేట్ 1% వంటి మందులను ఆకులపై పిచికారి చేసి మెగ్నీషియం పోషక లోపాన్ని సవరించుకోవలసినదిగా రైతులకు తెలియజేయడం జరిగింది. వర్షం రాక పంట గిడిశ బారి ఉన్నచోట పంట కీలక దశల్లో ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున లేదా 19:19:19 లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానము నంద్యాల శాస్త్రవేత్త డా. ఎస్. ఇషా పర్వీన్,డా.ఎం. జయలక్ష్మి ,డా.ఆర్. నసీరుద్దీన్,డా. బి. హ్. చైతన్య, డా. సతీష్ బాబు,డా . ఎస్. రమదేవి పాల్గొన్నారు. ఆ తదుపరి మండల వ్యవసాయ అధికారి కే.శేషాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతన్న మీకోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఎల్ నినో మీద ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు మరియు పంట పరిస్థితులను అంచన వేయడం జరుగుతుంది. ఆ తదుపరి రఘువరన్,ఉద్యాన అధికారి మాట్లాడుతూ మిర్చి సాగును తగ్గించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది విఏఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్వేత పత్రం పేరుతో ఉద్యోగులపై విష ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** శ్వేత పత్రం విడుదల పేరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులపై కూటమి ప్రభుత్వం విష ప్రచారం చేస్తున్నదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆరోపించారు. యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలు లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం, ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని పేర్కొన్న కూటమి ప్రభుత్వం, గద్దెనెక్కాక ఉద్యోగులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదన్నారు. ఉద్యోగులకు పిఆర్సీ గడువు ముగిసి మూడున్నరేళ్లు దాటినా 12వ పిఆర్సీని అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం రాగానే మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రకటించిన కూటమి పెద్దలు కనీసం పిఆర్సీ కమిషన్ ను కూడా నియమించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటన్నారు. ధరల సూచికకు అనుగుణంగా చెల్లించాల్సిన ఐదు డిఏలలో ఒక్క డిఏ మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. ఆర్థిక బకాయిలు కొద్దో గొప్పో చెల్లించినప్పటికీ, పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు లేవని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సరెండర్ లీవ్ బకాయిలు మూడేళ్లుగా సిఎఫ్ఎంఎస్ లోనే మగ్గిపోతున్నాయని ఆరోపించారు. గత పిఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు అతీ గతీ లేవన్నారు. సంక్షేమ పథకాలను భేషుగ్గా అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్న కూటమి పెద్దలు ఉద్యోగులు సైతం ప్రజలలో భాగమనే విషయాన్ని మరచినట్టున్నారన్నారు. అయినా సరే, కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో ఎదురుచూస్తున్న ఉద్యోగులపై శ్వేత పత్రం పేరుతో దుశ్ప్రచారానికి ఒడిగట్టడం దుర్మార్గమన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు సంబంధించిన వ్యయం మొత్తం రాష్ట్ర బడ్జెట్ వ్యయంలో సుమారు 28.4 శాతం మాత్రమేనని, అలాగే రెవెన్యూ వ్యయంలో సుమారు 36.9 శాతం మాత్రమే వెచ్చిస్తున్నట్లు బడ్జెట్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని, అలాగే రాష్ట్ర సొంత రెవెన్యూ ప్రకారం కూడా 68 శాతం మాత్రమేనని, అయితే ప్రభుత్వం 95 శాతం ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతున్నదని ప్రచారం చేయడం వెనుక కుట్ర దాగి ఉన్నదన్నారు. 12వ పిఆర్సీలో ఉద్యోగులకు అన్యాయం చేసేందుకే ఇలాంటి ప్రచారానికి తెరలేపినట్లు స్పష్టమవుతున్నదన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడం మానుకొని ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం మాట తప్పితే యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఏర్పడిన యుటిఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఒకవైపు పోరాడుతూనే, మరోవైపు పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడుతున్నద న్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక ఫలాలను అందించిన ఘనత యూటీఎఫ్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అప్రెంటీస్ విధానం రద్దు, రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధన మొదలుకొని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపు లాంటి కీలకమైన ప్రయోజనాలను ఉపాధ్యాయ లోకానికి అందించడంలో యుటిఎఫ్ పాత్ర గణనీయమైనదన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుంటూనే, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహించడంలో యూటీఎఫ్ అగ్ర భాగాన నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివప్రసాద్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలా శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి, వై.రామయ్య, సి.హెచ్.సాగర్, ఎస్.బాలయ్య, డి.కొండయ్య, ఎస్.సుబ్బరాజా, ఎన్.కొండయ్య, పి.గంగయ్య, ఎ.వి.రమణయ్య, కె.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణలకు జీతాలు ఇప్పించండి మహాప్రభో!

**మూడు నెలలుగా వేతనాలు లేక అవస్థలు -- ధరల పెరుగుదలతో ఆర్థిక భారం**

**విద్యార్థికి కనీసం రూ.15 చెల్లించాలి.. నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి**

**సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయానికి వినతిపత్రం**







**కూనవరం: ఆగస్టు 10, ప్రజా జ్యోతి** మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు సక్రమంగా అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షురాలు కుడియం భద్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కూనవరం మండలం టేకులబోరులోని సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న పీటీఎం సమావేశాలు తమపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కిరాణా దుకాణదారులతో మాటలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యాల నుంచి నిరంతర వేధింపులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్యాస్ సదుపాయం నిలిచిపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో వంట కార్మికులపై ఆర్థిక భారం మరింత పెరిగిందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి కనీసం రూ.15 చొప్పున వంట ఖర్చు, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే వంట చేసే ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు వంటకు అవసరమైన నీటి సదుపాయాన్ని పాఠశాల యాజమాన్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సత్యవతి, సీత, లలిత, రాజమ్మ, భద్రమ్మ, పైదా సత్యవతి, పైదా భద్రమ్మ తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

## సి వి రామన్ మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు

**--అధ్యక్షురాలిగా ఎస్ ఎన్ ఏ ఎస్ పార్వతి**

**-- చైర్మన్ జయరామ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణ స్వీకారం..**



**కాకినాడ జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ,బాధ్యత,ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే లక్ష్యంతో కిర్లంపూడి మండలం జగపతినగరంలోని సి వి రామన్ మహిళా జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థి సంఘం ఎన్నికలను నిర్వహించారు.జూలై 30,31 తేదీల్లో నామినేషన్లు స్వీకరించగా,ఆగస్టు 5న పోలింగ్ నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎస్ఎన్ఏఎస్ పార్వతి విజయం సాధించారు.విద్యార్థి సంక్షేమ సమన్వయకర్తగా సిహెచ్ వర్షిత,క్రమశిక్షణ కెప్టెన్‌గా బి షణ్ముఖ ప్రియ,సాంస్కృతిక కార్యక్రమాల కెప్టెన్‌గా పి ఉమ,క్రీడల కెప్టెన్‌గా ఎం.నాగ వరలక్ష్మి,పర్యావరణ క్లబ్ కెప్టెన్‌గా సి.హెచ్ వర్షిణి,సీఈసీ విద్యార్థుల సమన్వయకర్తగా డి లిల్లీ సరోజ ఎన్నికయ్యారు.ఎన్నికైన విద్యార్థి సంఘ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ శరకణం జయరామ్,అకాడమిక్ డైరెక్టర్ ఏ శ్రీను,ప్రిన్సిపాల్ ఆర్ కుసుమ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నికైన వారు పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేయాలన్నారు.విద్యార్థుల సమస్యలను అధ్యాపకుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కళాశాలలో క్రమశిక్షణ,విద్యా, సాంస్కృతిక,క్రీడా కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధ్యాపక బృందాన్ని,పాల్గొన్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

## వినాయక చవితి నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

**: సీఐ డి. వెంకటేశ్వరరావు**



**బేతంచెర్ల:ఆగష్టు10(ప్రజా జ్యోతి)** సెప్టెంబర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించే వినాయక చవితి నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సీఐ వెంకటేశ్వరరావు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన ఊరేగింపులను ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని కోరారు.

**తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం**

డీజేల హోరుకు బదులుగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కోలాటాలు, చెక్క భజనలు, మంగళవాయిద్యాలతో నిమజ్జన ఊరేగింపులను నిర్వహించాలని సీఐ సూచించారు.

**శాంతిభద్రతలకు సహకరించాలి**

నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఊరేగింపుల సమయంలో పోలీసుల సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపారు.

**భారీ సౌండ్ సిస్టమ్‌లపై నిషేధం**

శబ్ద కాలుష్యానికి కారణమయ్యే భారీ మైక్ సెట్లు, డీజే సౌండ్ బాక్సుల వినియోగంపై నిషేధం ఉంటుందని సీఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్సై రామేష్ బాబు , కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ ప్రముఖ సభ్యులు హుసేన్ రెడ్డి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మధు మోహన్ రెడ్డి, గూని నాగరాజు, పుల్లారెడ్డి, నాగేశ్వర్ రెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి!..


**పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలి!..**

**బాలలహక్కుల రక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధు సూధన్ రావు!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు(ప్రజాజ్యోతి ప్రతినిధి)** విద్యార్థినీలను,ప్రతీరోజు అందించే ఆహార నాణ్యత,ఆహారపదార్థాలపరిశుభ్రత, వంటశాల,సామాగ్రి స్టోరేజ్ గది, పరిశీలించారు. పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు,చల్లా మధుసూదన్ రావు, సూచించారు. సోమవారం, వి.ఆర్.పురం మండలంలో గుర్రంపేట ప్రాథమిక పాఠశాలను, సందర్శించి, బాలలకు ప్రతిసంవత్సరం ఇచ్చే ఎస్.ఆర్.కె.వి.ఎం,కిట్లనాణ్యత, మరియు వాటిపంపిణీ వివరాలు గురించి తెలుసుకున్నారు.అదేవిధంగా కస్తూరిబా విద్యాలయం రేఖపల్లి, పాఠశాలను సందర్శించి పిల్లలతో విద్యాభ్యాసం,ఆహార నాణ్యత,ఆహార పదార్థాల యొక్క పరిశుభ్రత వంటశాల పరిశుభ్రత వంట సామాగ్రి స్టోరేజ్ గదిని పరిశీలించారు.అదేవిధంగా కస్తూరిబా పాఠశాలలో, ఆర్.ఓ ,ప్లాంట్, రిపేరుగురించి సమగ్రశిక్ష వారితో మాట్లాడి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క సందర్శించి సమయంలో,వారివెంట ఐ.సి.డి.ఎస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లిక,మండల విద్యాశాఖ అధికారి 2 సి.హెచ్ బాబురావు,డాక్టర్ నీలుఫర్,ఎస్.ఓ, వెంకమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి ఓపెన్ అండ్ డిస్టెన్స్ విధానంలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మయ్య మరియు కోఆర్డినేటర్ డా. ఆర్. నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.అందుబాటులో ఉన్న (ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం కోర్సులు బి.ఏ. రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 3 సంవత్సరాలు, బి.ఏ. చరిత్ర, ఆర్థిక శాస్త్రం రాజకీయ శాస్త్రం 3 సంవత్సరాలు, బి.ఎస్సీ. గణితం, భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం 3 సంవత్సరాలు, బి.ఎస్సీ. గణితం, భౌతిక శాస్త్రం కంప్యూటర్ సైన్స్ 3 సంవత్సరాలు, బి.కామ్. కంప్యూటర్ అప్లికేషన్స్ 3 సంవత్సరాలు, బి.ఎల్.ఐ. ఎస్సీ. లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ 1 సంవత్సరం, కోర్సులకు ఇంటర్మీడియట్/10+2 లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు, దీ.వాషె. కోర్సులకు సంబంధిత సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ /10+2 పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. కోర్సుకు నిర్దిష్ట అర్హతలు కలిగిన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు కోర్సులకు మొదటి సంవత్సరం వార్షిక ట్యూషన్ ఫీజు రూ.3,300/-గా, సంబంధిత ల్యాబ్/ప్రాక్టికల్ ఫీజులు అదనంగా వసూలు చేస్తారు. కోర్సు ఫీజు రూ.5,300/-గా ఉంది.ఆసక్తి ఉన్న విద్యార్థులు గాజ-076, ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్లు సంప్రదించి కోర్సుల ఎంపిక, అర్హతలు మరియు ప్రవేశ ప్రక్రియపై అవసరమైన మార్గదర్శకత్వం పొందవచ్చని ప్రిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ తెలిపారు.మరింత సమాచారం కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలి

## ఉరుకుంద గ్రామం నందు పిడిఎస్ఎస్ పనులు కింద నిరంతర విద్యుత్ సరఫర... విద్యుత్ ఏఈ నరసన్న



**కౌతాళం ఆగస్టు 10 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ తగిన ముందస్తు చర్యలలో భాగంగా పిడిఎస్ఎస్ పదుల క్రింద 16 సంఖ్య గల నియంత్రకలను ఏర్పాటుచేసి నిరంతర నాణ్యత గల మరియు ఆల్పా ఓల్టేజ్ నివారించడానికి చార్జి చేయడం జరిగినది ఈ పనులు విద్యుత్ శాఖ ఎస్సీ ఈ ఓ కర్నూల్ ఆరు ప్రతాప్ కుమార్ నిరంతర పర్యవేక్షణలో ఎం. భాస్కర్ రావు ఈఈ కర్నూల్ విశ్వ శాంతి స్వరూప్ డిప్యూటీ ఇన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సురేష్ కుమార్ డిప్యూటీ కాంట్రాక్టర్, ఏ నర్సన్న అసిస్టెంట్ ఇంజనీర్, మల్లికార్జున అసిస్టెంట్ ఇంజనీర్, శ్రీనివాసులు లైన్ ఇన్స్పెక్టర్ మరియు కౌతాళం మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలకు గ్రామ ప్రజలు మరియు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జీతాల్లేక తీవ్ర ఇబ్బందుల్లో పంచాయతీ సిబ్బంది:

**బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని నిరసన**



**పోరుమామిళ్ల ఆగస్టు 10 (ప్రజా జ్యోతి (ప్రతినిధి)** పోరుమామిళ్ల పంచాయితీ లో గత కొన్ని నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ పారిశుధ్య, ఇతర విభాగానికి చెందిన సిబ్బంది వాపోయారు. బకాయి పడిన జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి దీర్ఘకాలంగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారం మారిందని ఆవేదన చెందారు. అందులో ముఖ్యంగా:పారిశుధ్య కార్మికులు: 21 మంది పారిశుధ్య కార్మికులకు ఆగస్టు 2025 నుండి డిసెంబర్ 2025 వరకు (గత 8 నెలల) జీతాలు బకాయి ఉన్నాయి.స్ట్రీట్ లైట్ ఆపరేటర్లు: 2 మంది స్ట్రీట్ లైట్ ఆపరేటర్లకు ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు (9 నెలల) జీతాలు రావలసి ఉంది.పంపు ఆపరేటర్లు: 12 మంది పంపు ఆపరేటర్లకు జనవరి 2025 నుండి డిసెంబర్ 2025 వరకు (ఏకంగా 12 నెలల) వేతనాలు నిలిచిపోయాయి. కంప్యూటర్ ఆపరేటర్: 1 మంది కంప్యూటర్ ఆపరేటర్‌కు ఆగస్టు 2025 నుండి డిసెంబర్ 2025 వరకు (5 నెలల) జీతం చెల్లించాల్సి ఉంది.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, రాత్రింబవళ్లు ప్రజలకు సేవలు అందిస్తున్న తమకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో నిత్యావసర సరుకుల కొనుగోలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పులు చేసి జీవనం సాగించాల్సి వస్తోందని వాపోయారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బకాయి పడిన వేతనాలను వెంటనే తమ ఖాతాల్లో జమ చేయాలని, లేనిపక్షంలో విధులను బహిష్కరించి నిరసన కాసేందుకు వెనుకాడమని హెచ్చరించారు.

# తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్‌లో అంబరాన్నంటిన బోనాల సంబురాలు

**బోనాలతో సందడి చేసిన విద్యార్థులు**

**అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు**

**సంస్కృతి, సంప్రదాయాలు భావి తరాలకు అందించాలి**

**కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**



శ్రీ ఆదిత్య స్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు: దేశ సంస్కృతి, సంప్రదాయాలు భావి తరాలకు అందించించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్నారు మరియు బోనాలతో సందడి చేశారు.

**ఎటపాక, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకోసమే పాఠశాలలో ఇటువంటి వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి తెలిపారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం తోటపల్లిలోని శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణలో సోమవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

**బోనాలతో విద్యార్థుల సందడి**

విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలతో సందడి చేయగా, చిన్నారులు అమ్మవారి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే పాటలు, పోతురాజుల విన్యాసాలతో పాఠశాల పరిసరాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు.

**సంప్రదాయాలపై అవగాహన అవసరం**

ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులకు చదువుతో పాటు మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ మల్లికతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# త్యాగాల పునాదులపై యుటిఎఫ్ ప్రస్థానం!..

**ఉపాధ్యాయులహక్కుల పరిరక్షణేలక్ష్యం!..**

**52వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా!..**

**రేఖపల్లిలో!..వి.ఆర్.పురం,లోఘనంగా జెండాఆవిష్కరణ!..**



**వి.ఆర్.పురం, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం, ఐక్యంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్)52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేఖపల్లి,ఎం.పి.డి.ఓ,ఆఫీస్ సెంటర్లో సోమవారం, మధ్యాహ్నం 12:30. నిముషాలకు, యు.టి.ఎఫ్,జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని, మండల యు.టి.ఎఫ్,ప్రధాన కార్యదర్శి నూనె జగదీష్, వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షతన, కోశాధికారి, యమ్ బాబు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ సీనియర్ కార్యకర్త, పూసం రామరావు,జెండాను ఆవిష్కరించారని వివరించారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్,మండల ప్రధాన కార్యదర్శి యన్ జగదీష్ మాట్లాడుతూ,యు.టి.ఎఫ్ 52 సంవత్సరాల ప్రస్థానం కేవలంఒక ఉపాధ్యాయ సంఘంచరిత్ర మాత్రమే కాదని, ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షణ కోసం సాగిన నిరంతర పోరాట చరిత్రని ఆయన అన్నారు. యు.టి.ఎఫ్,ను బలోపేతంచేయడానికి తమజీవితాలను అంకితం చేసిన సీనియర్ ఉపాధ్యాయ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యతని ఆయన గుర్తు చేశారు.ఎన్నో ప్రతి కూల పరిస్థితులు, ఒత్తిళు ,, ఇబ్బందులను, ఎదుర్కొంటూ సంఘజెండాను ముందుకు తీసుకెళ్లినవారి పోరాటస్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన సూచించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం నిల బడటం మాత్రమే కాదు, సమాజంలోని అణ గారిన వర్గాలహక్కుల కోసం,ప్రభుత్వ విద్యను కాపాడటం కోసం, విద్యార్థులకు సమానమైన విద్యాఅవకాశాలు కల్పించడం కోసం, యు.టి.ఎఫ్, తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, ఆయన స్పష్టం చేశారు. యు.టి.ఎఫ్,ప్రస్థానంలో తమ ప్రాణాలను, జీవితాలను, కుటుంబ సౌకర్యాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమానికి అంకితంచేసిన అమరుల, త్యాగ ధనుల, యు.టి.ఎఫ్, వ్యవస్థాపకులు అయిన,అప్పారి వెంకట స్వామి,దాచూరి రామిరెడ్డి, వత్సవాయి సూర్య నారాయణ రాజు,లకు ఈ సందర్భంగా ఘననివాళ్ళు అర్పించారు. వారిత్యాగాల స్ఫూర్తితో రాబోయే తరాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమం లోఎస్ అజయకుమార్,ఎస్ చందరావు,ఎన్ ప్రసాద్,ఏ రాము,టి అర్జున్,కె క్రిష్ణమోహన్, వెంకటేష్ బాబు,రాజేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో పుంత రోడ్డు, కాలువ ఆక్రమణ.. పంటలు నష్టపోతున్నామంటూ పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రైతుల మొర!

**పాడా పీడీకి వినతిపత్రం అందజేసిన రైతులు, న్యాయవాది కొసిరెడ్డి పేర్రాజు 30 అడుగుల రోడ్డును ఒక ట్రాక్టర్ మాత్రమే వెళ్లేలా కుదించిన ఆక్రమణదారులు**

**రైస్ మిల్లు, డెయిరీ ఫామ్ వ్యర్థాలతో నష్టపోతున్న వైనంసర్వే చేయించి, ఆక్రమణలు తొలగించి న్యాయం చేయాలని డిమాండ్!**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని 2 హైస్కూల్ ఎదురుగా ఉన్న పుంత రోడ్డు, పక్కనే ఉన్న సాగునీటి కాలువ తీవ్ర ఆక్రమణలకు గురై, స్థానిక రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారు. గత ప్రభుత్వంలోని కొందరు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ దారుణమైన ఆక్రమణలు జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సోమవారం నాడు రైతులు, వారి తరఫు న్యాయవాది కొసిరెడ్డి పేర్రాజుతో కలిసి పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ )ను కలిసి ఒక సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు.గతంలో, 2000 సంవత్సరంలో అప్పటి ఎంపీ గ్రాంట్ల నిధులతో ఈ 30 అడుగుల పుంత రోడ్డును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఆ సమయంలో ఈ రోడ్డు గుండా ఒకేసారి రెండు, మూడు ట్రాక్టర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేవి. పుంత లోపల ఉండే వందలాది ఎకరాల పొలాలకు వెళ్లేందుకు రైతులకు ఇది ఏకైక ప్రధాన మార్గంగా ఉండేది.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేల రాజకీయ అండదండలు చూసుకుని ఒక రైస్ మిల్లు యజమాని పుంత రోడ్డు పక్కనే ఒక పెద్ద గోడౌన్ నిర్మించారని ఈ క్రమంలో ఆయన పుంత రోడ్డుతో పాటు, పొలాలకు నీరు వెళ్లే కాలువను సైతం పూర్తిగా ఆక్రమించేశారు. లోపలి పొలాలకు సాగునీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు.దీనిపై బాధితులైన రైతులు ఎన్నోసార్లు సదరు రైస్ మిల్లర్ వద్దకు వెళ్లి, తమకు అన్యాయం చేయవద్దని, కాలువ మార్గాన్ని వదిలిపెట్టాలని బ్రతిమాలినా ఆయన ఏమాత్రం లెక్క చేయలేదని రాజకీయ బలంతో రైతులను బెదిరింపులకు గురిచేశారు. ఈ క్రమంలోనే, సదరు రైస్ మిల్లర్ దారిలోనే మరికొందరు పుంత లోపల ఉన్న రైతులు కూడా స్ఫూర్తి పొంది, మిగిలిన పుంత రోడ్డును ఆక్రమించుకుని సాగు చేయడం మొదలుపెట్టారు. దీనివల్ల 30 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డు కాస్తా, ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క ట్రాక్టర్ అతికష్టం మీద వెళ్లేలా ఇరుకుగా మారిపోయింది.

ఇదిలా ఉండగా, పుంత లోపలి వైపు ఉన్న ఒక రైతు తన పొలాన్ని ఒక డెయిరీ ఫామ్‌కు లీజుకు ఇచ్చారు. సదరు డెయిరీ ఫామ్ నిర్వాహకుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ, ఫామ్ నుంచి వచ్చే పశువుల వ్యర్థాలను, రసాయన జలాలను నేరుగా సాగునీటి కాలువల్లోకి వదులుతున్నారు. ఈ మురుగునీరు పంట పొలాల్లోకి చేరడం వల్ల చేతికొచ్చిన పంటలు కుళ్లిపోయి, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో మునిగిపోతున్నారు.

**పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు విన్నపం**

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో రైతులు సోమవారం 'పాడా' పీడీకి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం ద్వారా రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయి సర్వే చేయించాలని కోరారు. ఆక్రమణదారుల నుంచి పుంత రోడ్డును, కాలువను విడిపించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా స్పందించి, తమ పొలాలకు సాగునీరు అందేలా చూసి, తగిన న్యాయం చేయాలని గొల్లప్రోలు రైతాంగం వేడుకుంటోంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.



**బనగానపల్లె:ఆగస్టు=10 ప్రజాజ్యోతి** ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని చిత్తశుద్ధితో పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన గౌరవ మంత్రి పలు సమస్యలపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పట్ల మంత్రి గారి సానుకూల స్పందనపై బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం రమేష్ రెడ్డి

**పారిశుద్ధ్య పనులను పరిశీలన**



**పోడూరు, (ప్రజా జ్యోతి), - ఆగస్టు -10 :** పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు దూరమని, అందుకు డ్రైడే పాటించాలని ప్రత్యేక అధికారి కె బి కె ఎస్ రమేష్ రెడ్డి సూచించారు. మిని మించిలిపాడు సోమవారం దోమలు లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ దోమలు పెరగకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రజలు పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలు బారిపడకుండా ఉంటారని సూచించారు డ్రై డే ఫ్రైడే కార్యక్రమం చేయాలని పాటించాలన్నారు. ఇళ్ల వద్ద టైర్లు, రుబ్బురోలు, పగిలిన గ్లాసులు, త్రాగిన కొబ్బరిబోండాలు చేరిన నీటిలో దోమలు ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటాయన్నారు. దోమ కాటుకు మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి జ్వరాలు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గ్రామం లో నిల్వ ఉన్న నీటి ప్రాంతాలలో అపరిశుభ్రం ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలన స్ప్రేయింగ్ చేసారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్, టీడీపీ పార్టీ అధ్యక్షులు బొల్లా నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు నెక్కంటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముక్కే ఏసుబాబు, ఉప అధ్యక్షులు ఉంద్రు లింగమూర్తి, మండల బి సి సెల్ కార్యదర్శి ముక్కే సత్యనారాయణ, మండల తెలుగు యువత కార్యదర్శి బొల్లా దుర్గా ప్రసాద్, జనసేన అధ్యక్షులు ముక్కే రవిరాజు, బీజేపీ నాయకులు కూటమి నాయకులు మరియు వైద్య ఆరోగ్య శాఖకి చెందిన హెల్త్ అసిస్టెంట్ డి రామకృష్ణ, రాజకుమారి పాల్గొన్నారు

## కాళ్ల పారాణి ఆరకముందే మిస్సింగ్ అయిన నవవధువు

**తీవ్ర మానసిక వేదనలో మహిమ జ్యోతి కుటుంబ సభ్యులు**



**నంద్యాల( శిరివెళ్ల):ఆగస్టు=10 ప్రజాజ్యోతి శిరివెళ్ల:** కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన వివాహ సంబరాలు విషాద వదనంగా మానసిక వేదనగా మారాయి. వివాహం జరిగిన అతి కొద్ది రోజుల్లోనే భర్తతో కలసి జీవిస్తూ ఉండగా పెళ్లి కుమారుడు లూక నోటి నుండి మిస్సింగ్ అనే సమాచారం పెను విషాదంగా మారింది. నవ బుధువు కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక వేదనలో తల్లడిల్లు తున్న సంఘటన నంద్యాల జిల్లా శిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చోటు చేసుకున్నది. శిరివెళ్ల గ్రామానికి చెందిన వెలగల లక్ష్మీదేవి దావీదు దంపతుల రెండవ కుమార్తె మహిమ జ్యోతిని సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన లూర్తుకు జూన్ 24న వరుడి స్వగ్రామంలో అత్యంత వైభవంగా వివాహం జరిపించారు. వివాహమయ్యి రాకపోకలు కొనసాగుతూ ఇరువురు నవ దంపతులు కలిసి మెలిసి ఉంటూ అన్యోన్యంగా ఉండేవారని హిమజ్యోతి కుటుంబ సభ్యులు తెలిపారు. నెలరోజుల అనంతరం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కంపెనీలో వరుడు లూక ఉద్యోగం చేస్తూ ఉండగా అల్లుని వద్ద కూతురును వదిలి ఇంటికి వచ్చిన మూడు రోజుల్లోనే కూతురు కనిపించలేదనే వార్త గుండెలు పగిలేంత పని చేసిందని హిమ జ్యోతి తల్లి మరియు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎన్నో ఆశలతో భవిష్యత్తు మంచిగా ఉండాలని కోటి దేవతలను కోరుకుంటూ వివాహం జరిపితే కాళ్ల పారాణి ఆరకముందే అల్లుడి నోటి నుండి మిస్సింగ్ అయిందన్న వార్త కలచి వేసిందని అన్నారు. గత వారం రోజుల నుండి తన కూతురు హిమజ్యోతి ఆచూకీ కోసం వెతుకుతున్నా తమకు ఆచూకీ లభ్యం కావడం లేదని తమకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సంబంధిత పోలీస్ అధికారులు పేద కుటుంబంపై దయతలిచి మిస్సింగ్ మిస్టరీని ఛేదించి తమ కూతురు ఆచూకీ తెలియజేయాలని ప్రాధేయపడుతున్నారు. గత వారం రోజుల నుండి నిద్రాహారాలు మాని హిమజ్యోతి ఆచూకీ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూ కుటుంబ సభ్యులు బరువెక్కిన హృదయంతో బోరున విలపించారు. పెళ్లి కుమారుడు లూక తన భార్య కనిపించడం లేదన్న బాధ గాని ఆందోళన గాని లేదని అతని మాటలు మరింత కృంగదీస్తున్నాయని పోలీస్ అధికారులు పలు కోణాల్లో విచారించి తమ కూతురు ఆచూకీ తెలియజేయాలని లక్ష్మీదేవి విన్నవించుకున్నారు.

# 95 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 100 టీపీఎస్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా.. ఇప్పటికే తొలి మోడల్ పాఠశాలగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో ఏర్పాటు చేసిన స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించేలా సదుపాయాలు కల్పించారు. తాజాగా మరో 95 పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.928 కోట్ల వరకు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఒక్కో పాఠశాలకు భూమి, భవన పరిమాణం, మౌలిక సదుపాయాలను బట్టి సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.14 కోట్ల వరకు ఖర్చు కానుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అంచనాలు రూపొందించి పాఠశాల విద్యాశాఖకు పంపించారు. 95 పాఠశాలల నిర్మాణాలకు అవసరమైన పరిపాలనా అనుమతుల కోసం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యమంత్రి ఆమోదం అనంతరం ఉత్తర్వులు వెలువడితే టెండర్ల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా 2027-28 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయాలన్న నిర్ణయం నేపథ్యంలో టీపీఎస్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం పెరిగింది. ఈ




పాఠశాలలకు అవసరమైన నిధుల్లో 70 శాతం, అంటే సుమారు రూ.650 కోట్లను ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణం ద్వారా సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. మిగిలిన 30 శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏఐఐబీ, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి భారీగా రుణాలు సమీకరించే ప్రణాళికలో భాగంగానే ఈ నిధులను వినియోగించనుంది. రుణం అందడంలో ఆలస్యం ఏర్పడినా పనులు ఆగిపోకుండా రాష్ట్ర నిధులతో తొలిదశ నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నారు. ఏఐఐబీ తరఫున కన్సల్టెన్సీ ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తూ సంబంధిత అధికారులతో ప్రాజెక్టు అమలు, మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రమాణాలపై చర్చలు జరుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. టీపీఎస్‌లను కేవలం పాఠశాల భవనాలుగా కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఇప్పటికే కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందించేలా మౌలిక వసతులు కల్పించనున్నారు. తరగతి గదులతోపాటు డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, లైబ్రరీలు, ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన వసతులు, రవాణా సౌకర్యాలను కల్పించనున్నారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే ఆధునిక తరగతి గదులు, లైబ్రరీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లు, డిజిటల్ క్లాసులు, క్రీడా వసతులు, ఉచిత రవాణా వంటి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడంతోపాటు పాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పటికే అచ్చంపేట, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు రెండేసి టీపీఎస్‌లు మంజూరు కాగా.. గజ్వేల్‌కు కూడా పాఠశాలను కేటాయించారు. ఆరుట్లలో ప్రారంభమైన తొలి టీపీఎస్ నమూనాగా మిగిలిన పాఠశాలలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా 100 టీపీఎస్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంచి, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

# బిగ్ ప్లాన్‌లో బీజేపీ

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత పట్టు సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కమలనాథులు, ఈసారి ఎలాగైనా తెలంగాణ గద్దెనెక్కాలనే స్పష్టమైన దిశానిర్దేశంతో ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సమక్షంలో జరిగిన కీలక సమీక్షా సమావేశం, రాబోయే రోజుల్లో బీజేపీ అనుసరించబోయే రాజకీయ వ్యూహానికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది. తెలంగాణ బీజేపీకి ప్రధాన ప్రతిబంధకంగా మారిన పాత, కొత్త నేతల మధ్య విభేదాలను, అంతర్గత కలహాలను వెంటనే పక్కన పెట్టాలని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, రఘునందన్ రావు సహా ముఖ్య నేతలందరూ ఒకే తాటిపైకి వచ్చి పోరాడాలని అధిష్టానం స్పష్టం చేసింది. గతంలో కరీంనగర్, మేడ్చల్ అర్బన్, వికారాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షుల నియామకంపై నలుగుతున్న వివాదాలను సైతం బండి సంజయ్, ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డిల సూచనలకు ప్రాధాన్యం ఇస్తూ సర్దుబాటు చేయడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఐక్యతను నింపే ప్రయత్నం జరిగింది. భవిష్యత్తులో బిఆర్ఎస్ లేదా ఇతర పార్టీలతో పొత్తులు ఉంటాయనే ప్రచారాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముగింపు పలికారు. రాబోయే ఎన్నికల్లో జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికల్లోనైనా తెలంగాణలో ఏ ఇతర పార్టీతోనూ పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేస్తామని తేల్చి చెప్పారు. జాతీయ స్థాయిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో సమీకరణాలు వేరైనా, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ స్వయం సమృద్ధి దృష్ట్యా ఒంటరి పోరాటమే శ్రేయస్కరమని పార్టీ భావిస్తోంది. గత ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో గణనీయమైన ఓటు బ్యాంకు సాధించామని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం సీట్ల సంఖ్య పెరిగితే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సత్తా సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా బీజేపీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, యువత సమస్యలపై పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ధర్నాలు, నిరసనలు చేపడుతోంది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' వంటి ఫలాలను పేదలకు చేరకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందనే



అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. మండల స్థాయి నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ప్రతి నెలా నిలకడగా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతీ మూడు నెలలకోసారి కేంద్రీయ నేతలు రాష్ట్రాన్ని సందర్శించేలా పక్కా ప్రణాళిక రూపుదిద్దుకుంది. నేతల మధ్య ఉన్న చిన్న చిన్న భేదాభిప్రాయాలు పక్కనబెట్టి, వ్యూహాత్మకంగా ముందుకు సాగితే తెలంగాణ పీఠం దక్కడం అసాధ్యమేమీ కాదని కమలనాథులు భావిస్తున్నారు.

బండి సంజయ్ నివాసంలో సమావేశాలు..

బీజేపీ అధిష్ఠానం తెలంగాణ రాజకీయాల్లో మరో మలుపు తీసుకుంటూ వ్యూహాత్మకంగా కదులుతోంది. ఒకవైపు వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే పంజాబ్, గుజరాత్‌లో గెలుపుపై దృష్టి సారించిన కమలం పార్టీ మరోవైపు దరక్షిణాన పట్టు బిగించే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా కర్ణాటక తర్వాత గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న తెలంగాణలో పార్టీలో జోష్ పెంచడంతోపాటు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా వ్యూహాలు రూపొందిస్తోంది. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ పోరులో విజయం సాధించాలనే లక్ష్యంతో కేంద్ర స్థాయి నుంచి స్పష్టమైన దిశానిర్దేశం జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఢిల్లీని వేదికగా రాష్ట్ర నాయకుల సమావేశాలు జరగడం, పార్టీలో సమన్వయాన్ని పెంచే ప్రయత్నాలు ఈ వ్యూహానికి ప్రధాన అంశాలుగా మారాయి. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రెండింటిలోనూ బలమైన పనితీరు చూపాలనే ఆలోచనతో బీజేపీ అధిష్టానం పని చేస్తోంది. హైదరాబాద్‌లోని మున్సిపల్ ఎన్నికలు పార్టీకి కీలక పరీక్షగా మారనున్న నేపథ్యంలో, రాష్ట్ర స్థాయి నాయకత్వం, కార్యకర్తల సమన్వయం, సంస్థాగత బలం పెంచే దిశగా చర్చలు సాగుతున్నాయి. కేవలం ఎన్నికల క్యాంపెయిన్‌కు మాత్రమే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక రాజకీయ బలాన్ని నిర్మించే దృష్టితో వ్యూహాలు రూపొందుతున్నట్లు అర్థమవుతోంది. ఢిల్లీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసం రాష్ట్ర నాయకుల సమావేశాలకు ముఖ్య వేదికగా మారింది. ఇక్కడ జరుగుతున్న చర్చలు కేవలం సాధారణ సమావేశాలుగా కాకుండా, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలకు దారితీస్తున్నాయి. రాష్ట్ర స్థాయి నాయకులు, కేంద్ర నాయకత్వం మధ్య నేరుగా సంప్రదింపులు జరగడం వల్ల సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కార మార్గాలు చర్చించే అవకాశం ఏర్పడుతోంది. ఇది పార్టీలో కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించే దిశగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలోని వర్గ విభేదాలను అధిగమించి, ఐక్యంగా ముందుకు సాగాలనే సందేశం అధిష్టానం నుంచి స్పష్టంగా వస్తోంది. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో జరిగిన చర్చల్లో ఈ అంశం ప్రాధాన్యం పొందినట్లు సమాచారం. ఎన్నికల్లో విజయం సాధించాలంటే అంతర్గత సమస్యలు అడ్డంకిగా మారకూడదనే అవగాహనతో, నాయకుల మధ్య సమన్వయం పెంచే చర్యలు చేపట్టబడుతున్నాయి. ఇది పార్టీ సంస్థాగత బలాన్ని పెంచి, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవకాశం కలిగిస్తుంది. ఢిల్లీలో జరుగుతున్న ఈ కదలికలు తెలంగాణలో బీజేపీ స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసే ప్రయత్నంగా భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు అంతర్గత ఐక్యతను నిర్ధారించుకోవడం, స్పష్టమైన బాధ్యతల పంపిణీ, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం వంటివి ఇప్పుడు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ వ్యూహం ఎంతవరకు ఫలితాలు ఇస్తుందనేది రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్షాల పనితీరు, ప్రజా స్పందనపై ఆధారపడి ఉంటుంది. అయితే అధిష్టానం స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడం, సమన్వయాన్ని ప్రోత్సహించడం పార్టీకి సానుకూల సంకేతంగా నిలుస్తోంది. మొత్తంమీద ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఈ చర్చలు, సమావేశాలు తెలంగాణలో బీజేపీ రాజకీయ వ్యూహాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికల లక్ష్యం, అంతర్గత ఐక్యత, సంస్థాగత సమన్వయం ఈ మూడు అంశాలపై దృష్టి సారించి అధిష్టానం ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్..

**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతోపాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, కేబినెట్ నుంచి ఒకరికి ఉద్వాసన పలుకుతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ.. ప్రస్తుతం ఆమేరకు అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం అందరిలో ఉత్కంఠ నెలకొంది. పక్క రాష్ట్రమైన కర్ణాటలో మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం తన ఫోకస్‌ను తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పెట్టినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళు పూర్తయింది. పలువురు సీనియర్, జూనియర్ ఎమ్మెల్యే మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పలు సందర్భాల్లో బహిరంగంగానూ మంత్రి పదవి దక్కలేదని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి పదవి కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఈసారి కేబినెట్ విస్తరణలో ఎవరికి అదృష్టం వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కేబినెట్ విస్తరణకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతో పాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండు బెర్త్ లలో ఎస్టీ, రెడ్డి సామాజిక వర్గాల వారికి చాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి రేసులో రామచంద్రు నాయక్, బాలు నాయక్ లు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఒకరికి మంత్రి పదవి దక్కేఅ వకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు.. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సుందర్శన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎలాంటి ప్రాతినిధ్యం లేదు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ కొనసాగుతున్నారు. అయితే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి కేటాయించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. అధిష్టానం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం ఇస్తే.. ఆ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేసులో సుందర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. మరో పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ పూర్తవుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటుండగా.. వీరిలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది. ఈసారి మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ప్రస్తుత కేబినెట్‌లో కొనసాగుతున్న వారిలో ఒకరికి ఉద్వాసన పలికే అవకాశాల ఉన్నట్లుగా ఇటీవల కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, ఇప్పుడు అలాంటిదేమీ లేదని తెలుస్తోంది. ఒకవేళ ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న ఒకరికి ఉద్వాసన పలికితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి చాన్స్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

## గౌరిదేవిపేటలో శ్రీరామ హృదయ కలశం

### అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

**ఎటపాక, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం నిర్వహించారు. వికాస్ తరంగిణి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులు కలశాన్ని తాకి నమస్కరించుకునే అవకాశం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముచ్చింతల్‌లోని స్వామివారి ఆశ్రమం నుంచి ఈ శ్రీరామ హృదయ కలశాన్ని తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. గురు పౌర్ణమి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని దేవాలయాన్ని కేంద్రంగా చేసుకుని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు కలశాన్ని తాకి నమస్కరించుకునే అవకాశం కల్పిస్తున్నారు. నాలుగు మండలాల్లో 40 ఆలయాల్లో కార్యక్రమాలు చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో ఇప్పటివరకు సుమారు 40 దేవాలయాల్లో శ్రీరామ హృదయ కలశం కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు శ్రీరామ నామస్మరణకు ప్రేరణ కలిగిస్తోందని పేర్కొన్నారు.



గౌరిదేవిపేట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ హృదయ కలశ కార్యక్రమంలో భక్తులు

## అధికారులందరు చర్చించి మురికి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### ఏపీ అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు

**దువ్వూరు, ఆగస్టు10 ( ప్రజా జ్యోతి )** డబుల్ ఇంజన్ సర్కారా...లేకుంటే డబ్బులు ఇంజన్ సర్కా రా... అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు సూటి ప్రశ్న ఇందుకు నిదర్శనమే సోమవారం రోడ్డు పై ప్రవహిస్తున్న మురికి నీరు ప్రాంతాన్ని పరిశీలించాం. దువ్వూరు మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు ప్రభుత్వ రహదారి ఇరువైపులా సైడ్ కాలువలు నిర్వహించకపోవడం. చాలా సంవత్సరాల నుండి వాహనదారులతోపాటు స్థానికంగా ఉంటున్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు. ఒకవైపు రోగాల బారిన పడుతూనే మరోవైపు ప్రమాదాలకు గురవుతున్నారని, అధికారులు నాయకులకు అనుకూలంగా వస్తూపోతూ ఏదో చేస్తున్నాం అన్నట్టుగా తాత్కాలికంగా కొలతలు తీసుకుంటున్నారు. తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని, ఈ సమస్యను రాష్ట్ర జిల్లా మండలాధికారులతో చర్చించి తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో అభివృద్ధిని ఆకాంక్షించే అందరినీ ఏకం చేసి పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తోపాటు బుద్దిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు గారు మాట్లాడుతూ....అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ, మండల, పట్టణ సుపరిపాలనే మాకు ముఖ్యం, ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయమంటూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు మరి దువ్వూరు మండల ప్రజలకు వైద్య,రవాణా పరంగా ఏమాత్రం న్యాయం చేస్తున్నారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అధికారంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప దువ్వూరు మండల ప్రజల యొక్క ఆకాంక్షలు కోరికలు తోపాటు మౌలిక వసతులు ఏమాత్రం కూడా మెరుగుపడడం లేదు. తక్షణమే భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కులను కల్పించాలని, సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి గైడ్లైన్స్ పాటిస్తూనే ప్రజల యొక్క కూడు,గూడు,గుడ్డ తో పాటు విద్య వైద్యాన్ని తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో తేవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా దువ్వూరు మండల పరిధిలో ఉన్న ప్రజానీకానీ ఏకం చేసి పెద్ద ఎత్తున హక్కులు సాధించుకునే విధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు,టీం సభ్యులు నందకుమార్, ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు అభివృద్ధిని ఆకాంక్షించే రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



## హుస్సేన్ సాగర్‌లో టేకాఫ్..

### ప్రకాశం బ్యారేజీలో ల్యాండింగ్.. రెండు రాష్ట్రాల సీ ప్లేన్ సర్వీసులు

**హైదరాబాద్ బీ** తెలుగు రాష్ట్రాల మధ్య సరికొత్త పర్యాటక శకానికి శ్రీకారం చుట్టే సీ-ప్లేన్ ప్రాజెక్టు ఊహల నుంచి ఆచరణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, కేంద్రం సానుకూలతతో ఈ ప్రతిష్ఠాత్మక పథకం పట్టాలెక్కుతోంది. ఈ క్రమంలోనే, హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో 'వాటర్ ఏరోడ్రోమ్' ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేశారు. హుస్సేన్‌సాగర్ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజీ వరకు విమానంలో ప్రయాణించే అద్భుత అనుభూతిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా కసరత్తు ముమ్మరమైంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమై ఈ ప్రతిపాదనను చర్చించారు. హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీ-ప్లేన్ సేవలు ప్రారంభిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పడుతుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ చర్చల అనంతరం ప్రాజెక్టులో వేగం పుంజుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలకు అనుగుణంగా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఉన్నతాధికారుల బృందం నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. సీ-ప్లేన్‌లు సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్ అవ్వడానికి అవసరమైన వాటర్ ఏరోడ్రోమ్ పాయింట్లు, నీటి లోతు, ప్రయాణికుల రాకపోకలకు అనువైన ప్రాంతాలపై ప్రాథమిక అంచనాకు వచ్చారు. త్వరలోనే ఈ బృందం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కూడా ఇదే తరహా సర్వే నిర్వహించనుంది. సీ-ప్లేన్‌ల కోసం ప్రత్యేకంగా రన్‌వే అవసరం లేదు. నీటిపైనే దిగి, అక్కడి నుంచే గాల్లోకి ఎగురుతాయి. వీటి కోసం 'వాటర్ ఏరోడ్రోమ్'లను నిర్మిస్తారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఒక్కో సీ-ప్లేన్‌లో 9 నుంచి 12 మంది ప్రయాణించవచ్చు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో ట్రయల్ రన్స్ జరిగినా, ఈసారి పూర్తిస్థాయి సర్వీసులు ప్రారంభించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఉన్నాయి. ఏఏఐ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తదుపరి చర్యలు తీసుకోనున్నాయి.

మీా బ్రతకుంతా మత రాజకీయమే

హైదరాబాద్, ఆగస్టు 10

కేంద్ర మంత్రి బండి సంజయ్ బతుకంతా మతం పేరు చెప్పుకుని రాజకీయం చేయడమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కూడా బీజేపీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని మండిపడ్డారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,